


డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

# అశ్వమేధ యజ్ఞము - అనుయాజ

# శ్రీ రాజసూయ గాయత్రీ మహాయజ్ఞము







విశ్వమాత సమాఖ్య, శాంతికుంజ సూర్య క్షేత్రము

నంబూరు రైల్వే స్టేషను వద్ద, కొప్పురావూరు, గుంటూరు.

## అశ్వమేధ యజ్ఞము - అనుయాజ

# శ్రీ రాజసూయగాయత్రీ మహోయజ్ఞము


మార్గదర్శనము

**డాక్టర్ మారెళ్ళ శ్రీరామకృష్ణ**
M.Sc., Ph.D.,

రూపకల్పన

**D.V.N.B. విశ్వనాథ్**

### పరమపూజ్య గురుదేవులు వేదమూర్తి, తపోనిష్ఠ పండిత శ్రీరామశర్మ ఆచార్య మాతాభగవతీదేవి శర్మ ఋషి యుగ్మ ప్రేరణతో సంరక్షణలో మార్గదర్శనంలో

# అశ్వమేధ యజ్ఞశృంఖల

భావనాశీలురగు ప్రజ్ఞాపుత్రుల నిర్వహణలో కొనసాగుతున్నది. పూజ్యవరుల తపోప్రాణశక్తుల సంయోగంతో ఆవిర్భవించిన శక్తిని, అనుయాజగా వసుధైవ కుటుంబక నిర్మాణ సంకల్పముతో రాజసూయ గాయత్రీ మహాయజ్ఞరూపకల్పన చేసి అందిస్తున్నాం.

పూర్వయుగాలలో రాజులు, మహారాజులు, చక్రవర్తులు అశ్వమేధ, రాజసూయ మహాయజ్ఞాలను నిర్వహించేవారు. ఈనాడు ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలే పరిపాలకులు. అందువల్ల ప్రజల దృష్టి కోణాన్ని మార్చటానికి అశ్వమేధ రాజసూయ మహాయజ్ఞ పరంపర కొనసాగాల్సి ఉంది.

రాబోయే రెండు దశాబ్దాలలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచ చరిత్రలోనో ఇతర గ్రహాల చరిత్రలోనో గొప్ప మార్పులను తీసుకురాబోతున్నది. ఇతర గ్రహవాసులు కూడా రావచ్చు. దానికి అంతర్గ్రహ సమితి ఏర్పాటవుతుంది. అందుకుగాను మనం గ్రహదేవతలను, గ్రహాధి దేవతలను, ప్రత్యధిదేవతలను ఆహ్వానించాలి. దాన్ని Invocation అంటారు. దేవశక్తుల ఆహ్వానం దేవ, పూజన, యజనాలతో చేయాలి. అందుకే రాజసూయంలో ఆయాదేవతల ఆహ్వానము పూజనం సర్వతోభద్ర పూజనంతోనూ, యజనం ఆయా ప్రత్యేక మంత్రాహుతులతోనూ చేస్తున్నాం.

ఎప్పుడో ద్వాపర యుగంలో దేవర్షియైన నారదుని ప్రోత్సాహంతో శ్రీకృష్ణ పరమాత్మ దేవశక్తుల ప్రతీకలైన పాండవుల చేత ఈ రాజసూయ యజ్ఞం చేయించాడు. జైత్రయాత్రతో అపరిమితంగా నిధులు చేకూరాయి. ఇప్పుడు దానికి ప్రత్యామ్నాయంగా విద్యారణ్యస్వామి రూపొందించిన శ్రీమహాలక్ష్మీ సాధనను గత సంవత్సర కాలంగా చేస్తున్నాము. దాంతోపాటు గాయత్రీ లలితా భాగవత విశ్వ ఏకీకరణ యజ్ఞాలు జరుగుతూనే ఉన్నాయి. వాటిని గురించిన వివరణ శ్రీరామకృష్ణ మాస్టారు రూపొందించిన అశ్వమేధ యజ్ఞము– అనుయాజ– గాయత్రీ – లలితా భాగవత విశ్వఏకీకరణ యజ్ఞము అనే పుస్తకము నుండిపొందవచ్చు. శ్రీ మహాలక్ష్మీ సాధన పుస్తకము కూడా చదవాలి.



దివ్యపాలక వర్గం ఏర్పడి గ్రహాంతర నిర్దేశం, పాలన, మార్గదర్శనం సమకూరుస్తూనే ఉన్నదని దివ్యజ్ఞాను లందరికీ తెలుసు. మీన యుగం నుండి కుంభ యుగానికి మానవజాతి పరిణామ క్రమాన్నే యుగ పరివర్తనగా ప్రజ్ఞాయుగావతరణంగా మనం చెప్పుకుంటున్నాం. అందువల్లనే అణుధార్మికశక్తి ప్రకటితమైంది.

మిత్రావరుణులు, అశ్వినులుగా, వశిష్ట అగస్త్య రూపాలలో అవతరించారు. వారిద్దరూ కుంభ సంభవులు. వారి ద్వారా కొత్త జాతి రూపొందుతుంది. దాన్నే దేవరాజ్యం అంటాము. పెద్ద ఎత్తున సామూహిక ఉపదేశాలు జరుగుతున్నాయి. పరమపూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య, భగవతీ మాత గాయత్రీ మంత్రాన్ని యజ్ఞాన్ని విశ్వజనీనం చేశారు. దక్షిణాపథాన్నంతటినీ ఆచార్య డా॥ శ్రీరామకృష్ణ నడిపిస్తున్నారు. వసుధైవ కుటుంబక భావన వచ్చి తీరుతుంది. జాతులు, మతాలు అన్నీ ఒకటిగా కలిసిపోతాయి. వైవస్వతమను పాలన, మైత్రేయుల మార్గదర్శనంలో, అగస్త్య, వశిష్ఠులు కొత్త జాతిని, దేవరాజ్యాన్ని ధరిత్రిపై స్థాపిస్తారు. అదే భువిపై స్వర్గావతరణ. Great Bear (సప్తర్షిమండలం), The Pleiades (కృత్తిక), Sirius, Castor, Pollux మండలాల నుండి శక్తిధారలు వర్షిస్తున్నాయి. నారదుని అవతరణ, సనత్కుమారునితో కలిసి భక్తియోగ ప్రచారం జరుగుతున్నది. భారతదేశపురాశి మకరం నుండి కుంభానికి మారుతున్నది. అందువల్ల భారతదేశపు నైతికత అట్టడుగు స్థాయికి చేరుతున్నది. భౌతికత, విలాసాలు, నాస్తికత్వం, విశృంఖలత్వం, విప్లవాలు, మారణకాండ, Terrorism పరాకాష్టకు చేరుకున్నాయి. భారత ప్రాన్సులు ఆధ్యాత్మికంగా దగ్గరవుతాయి. అందుకే Da Vinci Code అంత ప్రాచుర్యం పొందింది. భౌతిక జగత్తుపై సంపూర్ణమైన అధికారం వస్తుంది. రోదసీ రహస్యాన్వేషణ, కాంతి శబ్దాల సున్నిత ప్రయోగాలు ఎన్నో జరుగుతున్నాయి. Quantum Physics, Bio Technology, Nano Technology అద్భుతంగా అభివృద్ధి చెందుతున్నాయి. చివరికి వీటి వల్లనే మానవునిలో ఆధ్యాత్మిక జాగృతి కలుగుతున్నది. రేపు ఈ భౌతికతయే ఆధ్యాత్మికతగా మారుతుంది. దీన్నే పూజ్య వరులు శాస్త్రీయ ఆధ్యాత్మికత అంటారు. (Scientific Spiritualism) మానవ జాతి ఇంద్రియలోలతను జయిస్తుంది. Sex అవసరమే ఉండకపోవచ్చు. Conciousness (చేతన) హృదయ చక్ర, విశుద్ధి చక్రాల మధ్యగల సుషుమ్నలోనికి ప్రవేశిస్తుంది. (Thymus) పదార్థయొక్క 5 స్థితులపై ఆధిపత్యం వస్తుంది. Group

Contacts ద్వారా ఉపదేశాలు శిక్షణ జరుగుతాయి. Electronic Media దీన్ని చాలా సులభతరం చేస్తున్నది గదా. సమాధిస్థితి లభించటం అతి సహజంగా మారుతుంది. కాని బాధ్యతలను విస్మరించరు. అన్ని స్థితులలోనూ ఒకేసారి ఉండగలగటమే యోగమని గ్రహిస్తాడు మానవుడు. కుటుంబ, సామాజిక బాధ్యతలను నిర్వర్తిస్తూనే సమాధిస్థితి. యోగంలో ఉన్నతిని గురువు శబ్దం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉపదేశంతోనే లభింపచేస్తాడు. మూడవనేత్రం ఆజ్ఞాచక్రంలో వికసిస్తుంది.

మనం కొంచెం సూక్ష్మదృష్టితో చూస్తే జరిగేవన్నీ కనిపిస్తాయి. నకార వాదులకు అంతా నల్లగానే కనిపించి ఏం జరగటం లేదని పెదవి విరుస్తున్నారు. సకార వాదులు (Optimists) మాత్రం వెలుగును చూచి ఆనందిస్తున్నారు.

కాని మంత్రాలతో చింతకాయలు రాలవు గదా. మన ప్రయత్నంలో లోపం ఉండగూడదు. పరమగురువులు చెప్పినట్లు సమయదానం, అంశదానం, శ్రమదానం, ప్రతిభాదానం సంపూర్ణంగా చేయాలి. రాజసూయంలో ముంగిస కథలో భావం అదే. భామాషాహీలు, చంద్రగుప్తులు, శివాజీలు, వివేకానందులు, రామతీర్థులు ప్రజల్లో ఎందరో ఉన్నారు. వారిని మూర్ఛలో ఉన్న లక్ష్మణులుగా గురుదేవులు వర్ణిస్తారు. వారు మూర్ఛ నుండి తేరుకోవాలంటే సంజీవి కావాలి. దాన్నే సంజీవనీ విద్యగా, జీవన సాధనా శిబిరాలు నిర్వహించి పూజ్యవరులు వివరించారు. అదేపని ఈ నాటికీ ఆచార్య శ్రీరామకృష్ణ చేస్తున్నారు. కుంభయుగం తేవటానికి కుంభ సంభవులు కావాలి. అగస్త్య వశిష్ఠులు, రామకృష్ణ పరమహంస, శ్రీరామకృష్ణ మాస్టారు కుంభలగ్నంలో కుంభరాశిలోను గూడా జన్మించినవారే.

ఈ బృహత్తర అనుయాజ కార్యక్రమ నిర్వహణకు రాజసూయ గాయత్రీ మహాయజ్ఞ శృంఖల పార్థివ సంవత్సర మకర సంక్రాంతి శుభదినాన గుంటూరు శాంతి కుంజ సూర్య క్షేత్రంలో ఆచార్య శ్రీరామకృష్ణుల చేత ప్రారంభించ బడింది. ఇది ఆంధ్రదేశ మంతటా భారదేశమంతటా విశ్వమంతటా జరగాలని వారి కోరిక.

ఈరాజసూయ గాయత్రీ మహాయజ్ఞం త్రిరాత్రం (త్రిదివసీయం) అంటే మూడు రోజులు జరుగుతుంది.



## మొదటి రోజు

1. శోభాయాత్ర, షట్కర్మలు
2. కలశస్థాపన
3. గణేశ, గౌరీ పూజనము
4. త్రిదేవతా ( వేదమాత, దేవమాత, విశ్వమాత) పూజనము. ఇది క్రమంగా సరస్వతీ, శ్రీ, దుర్గా, సూక్తాలతో చేయబడుతుంది.
5. జగద్గురు పూజనము : యజ్ఞ భగవానుడైన, శ్రీకృష్ణ జగద్గురుపూజ పురుష సూక్తంతో జరుగుతుంది.
6. సప్తర్షి పూజనము.
7. పంచతత్త్వ పూజనము
8. సర్వతోభద్ర వేదికా పూజనము
9. ఈ క్రింది ఆహుతులతోహవనం

   1) గాయత్రీ మంత్రం -108

   2) మహామృత్యుంజయ -11

   3) చతుర్వింశతి గాయత్రి -24

## రెండవ రోజు

1. గాయత్రీ హవన విధి, షట్కర్మలు
2. కలశ పూజనాదులు
3. దేవపూజనము, స్వస్తి వాచనము
4. మంత్రాహుతులు

   1. గాయత్రి -10మాలలు
   2. మహామృత్యుంజయ - 1మాల
   3. గణపత్యథర్వశీర్షం 10 మంత్రాలు

4. నవగ్రహ హోమం - 28 మంత్రాలు
5. అష్టదిక్పాలకాది హోమం - 43 మంత్రాలు

6. జయాది హోమం -ఆహుతులు -55

7. ఆయుష్యహోమం - ఆహుతులు 9

8. రాజసూయ హోమం - ఆహుతులు 13+7=20

9. ఇంద్ర -1

10. అగ్ని -1

11. మధుసూక్త సంపుటి 4

**మూడవ రోజు**

1. గాయత్రీహవనము
2. పూర్ణాహుతి

ఈ విధంగా కోటి ఆహుతులను వేస్తే మన రాష్ట్రం, మనదేశం మన ప్రపంచం సుసంపన్నం అవుతుంది. వినూత్న పరిపాలన మొదలవుతుంది. మనం పైన చెప్పుకున్న ఆశయాలు నెరవేరుతాయి.

దీనికి అనుబంధంగా

1) పరమపూజ్య గురుదేవుల జీవనయాత్ర
2) జ్యోతిర్విజ్ఞానం ( నవగ్రహ యజ్ఞ ప్రశస్తి)
3) పరమపూజ్య గురుదేవుల గాయత్రీ యజ్ఞ మహత్వం సరళానువాదం

డా॥ శ్రీరామకృష్ణ మాస్టారి ప్రేరణ, మార్గదర్శనాలతో

**మీ**

**విశ్వనాథ్**



# వేదమూర్తి, తపోనిష్ఠ పండిత శ్రీరామశర్మ ఆచార్య గురుదేవుల జీవనయాత్ర

యుగద్రష్ట స్థాయికి చెందిన అవతార సత్తారూపంలో పరమపూజ్య గురుదేవులు 80 సంవత్సరాల జీవితకాలంలో (1911-1990) ఎంత చేశారో అంత ఇతరులెవరూ చేసిన దాఖలా మనకు కనిపించదు. కోట్లాదిమంది మనుషుల మనస్సుల నిర్మాణం వారి ఆలోచనా రీతిలో పరివర్తన, యుగనిర్మాణ ప్రాతిపదికను తయారుచేసి నిలిపి ఉంచడం వంటి కార్యక్రమాలను ఆయనస్థాయికి చెందిన సత్తామాత్రమే చేయగలుగుతారు. అటువంటి వారు కొన్ని లక్షల సంవత్సరాలుగా అప్పుడప్పుడు భూమిమీద అవతరిస్తూనే ఉన్నారు. వారి గురించి మనం చెప్పుకునే టప్పుడల్లా ఇటుకతో సిమెంటుతో, ఇసుకతో నిర్మించిన భవనాల కంటే ప్రధానంగా వారి ప్రేమ, సంవేదనలతో తడిసి, ఆ మమతలో స్నానం చేసి వారి ఆప్యాయతను అనుభవించిన లక్షలాది మంది మనకు కనిపిస్తారు. వారి ఒక్కమాటతో సంపూర్ణ సమర్పణ చేసిన వారెందరో? స్వాతంత్ర్య సంగ్రామం జరిగేటప్పుడు అటువంటి వాతావరణం అన్ని చోట్లా మనకు కనిపించేది. ప్రతి ఇంటి నుండి సత్యాగ్రహులు కదలివచ్చేవారు. ఆ భావనల యొక్క ఆవేశం చిరస్థాయిగా నిలువలేదు. ఆ రోజుల్లో ఎందరో త్యాగశీలురు తమ సర్వస్వాన్ని, చదివే చదువును గూడా వదలివేసి దేశస్వాతంత్ర్యం కోసం పాటుపడ్డారు. బాపూజీ భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కాంగ్రెస్‌ను రద్దుచేసి అందరూ ఆదర్శ స్వయం సేవకులుగా తయారై దరిద్ర నారాయణులను పైకి తీసుకురావడానికీ, దేశనిర్మాణానికి నిమగ్నులు కావాలని సలహా ఇచ్చారు.

అందరికీ తెలుసు, అది జరుగలేదని. దేశం యొక్క కీర్తి ధ్వజం రూపంలో ఆ మహాపురుషుడు గూడా ఒక సంవత్సరంలోనే కీర్తిశేషులై వెళ్లిపోయారు. కొద్ది మంది మాత్రమే ఆయన ఆదర్శాలను అనుసరించి నడిచేవారు మిగిలారు. అవకాశ వాదులు మాత్రం రాజకీయ రంగంలో వెలుగొందారు. బ్రిటీషు వారు వెళ్లిపోయినా వారి వారసత్వం మనల్ని వదలలేదు. తెల్లవారు పోయినా, నల్లదొరలు శాసనం చేపట్టారు. అధికార దుర్మదాంధులు శాసకులైనారు. వారు సృజేతలు కారు. అవశేషంగా మిగిలిన సబర్మతి లాంటి ఆశ్రమాలలో మాత్రమే సేవాకార్యక్రమాలు కొనసాగాయి. బాపూ ఆశయాలు వాటిలో మిణుకు మిణుకుమంటున్నాయి. వినోభా బావే లాంటి వారు గతించిన తర్వాత చెప్పుకోదగ్గ ఆదర్శవంతులైన

నాయకులేరీ? పరమపూజ్య గురుదేవులు తమ దివ్యదృష్టితో దీన్నంతటిని చూడగలిగారు. ఏదో భవ్యభవనాలు, ఆశ్రమాలు, తంత్రం తయారు చేసే ముందు దేశానికి సాంస్కృతిక, భౌతిక, అధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని చూపగలిగే ఎందరో వ్యక్తులను తయారుచేయాలి. క్రీ.శ. 1911 శక సం. 1968లో జన్మించి దేశ స్వాతంత్ర్య ఆకాంక్షతో ఉన్మత్తులైన శ్రీరామమత్ అని పిలుచుకునే ఆచార్య దేవులు ముందు తాను తపించారు. విచారక్రాంతి నిర్మాణానికి ఆధారభూతమైన తంత్రాన్ని స్వయంగా తాను, పరమవందనీయ మాతాజీల రూపంలో నిలబెట్టారు. అఖండ జ్యోతి పత్రికను ఆయన స్వయంగా వ్రాసుకునేవారు. మమత నిండిన గాయత్రీ మహాపురశ్చరణల పూర్ణాహుతి సందర్భంగా ఆయన మధురలో గాయత్రీ తపోభూమి స్థాపన గురించి 1952-53లోనే ఆలోచించారు. గాయత్రీ తపోభూమిలో 108 కుండముల యజ్ఞం తరువాత మొట్టమొదటిసారిగా 1953 లో అక్కడనే ఆయన గాయత్రీ మంత్ర దీక్షను ప్రసాదించారు. ఆధ్యాత్మిక ఆధారం తయారుకాకుండా, మనోభూమిలో భావనల స్థాయిలో పరివర్తన తీసుకురావడం సాధ్యపడదని ఆయన భావించారు. అధిక పరిమాణంలో (మోతాదులో) ప్రతి ఒక్కరికీ గాయత్రీ యజ్ఞ తత్త్వ దర్శనం అందిస్తూ వచ్చారు. గాయత్రీ పరివార్ రూపంలో ఒక మహావృక్షం యొక్క మూలాధారం ఆస్థాపన ప్రజలందరి మనసులలో ప్రారంభమైన భావ సంవేదనల ఉదాత్తత పెరిగి పెద్దదై తమ గురు సత్తా కొరకు సమర్పణ, యజ్ఞీయజీవనాన్నలవరచుకునే ప్రేరణా బలపడినాయి. వారు సర్వమేధ రూపంలో తమ సర్వస్వాన్నీ బలిదానం చేసి నరమేధం రూపంలో తమను తాము సమాజ శ్రేయస్సు కొరకు సమర్పించుకునే రెండు యజ్ఞాలను చేశారు. తమ జమిందారీ బాండ్లను పరమవందనీయ మాతాజీ నగలను (250 తులాలు) ఖర్చుచేసి, మధుర నుండి బృందావనం వెళ్లే దారిలో పూర్వం దూర్వాస మహర్షి తపస్సు చేసిన స్థలంలో 1953 లో గాయత్రీ తపోభూమి భవనాలను నిర్మించారు. 2002-03 సంవత్సరం స్వర్ణ జయంతి గూడా జరిగింది. గురుదేవుల జన్మభూమియైన ఆవల్‌ఖేడా మధురకు 40మైళ్ళు దూరం. అక్కడ నించి అఖండజ్యోతిని గాయత్రీ తపోభూమికి తరలించడం మొట్టమొదట జరిగింది.

భూత గృహం పేరు గల్గిన హవేలీలో ఇది జరిగింది. ఆ అఖండ జ్యోతి సమక్షంలోనే ఆయన తపస్సు జరిగింది. అఖండ జ్యోతి సంస్థాన్, ఘియామండీ రూపంలో వికసించింది. తరువాత మధురలో గాయత్రీ తపోభూమి నిర్మాణం జరిగింది. బృందావనం రోడ్డు మీద 1952 నుండి 53 వరకు నిర్మాణ కార్యక్రమం



జరిగింది. అక్కడ 1958లో సహస్రకుండ యజ్ఞం తరువాత సుసంఘటితమైన గాయత్రీ పరివార్ ఏర్పడింది.

గురుదేవులు ఉత్తరప్రదేశ్‌లోని అగ్రా జనపథంలో ఆవల్‌ఖేడా గ్రామంలో ఒక జమీందారీ బ్రాహ్మణ కుటుంబములో 20-9-1911 ఆశ్వయుజ కృష్ణ త్రయోదశి రోజున జన్మించారు. చిన్నతనం నుండే అధ్యాత్మ సాధనలో, చర్చలలో గాఢమైన అభిరుచి.

పది సంవత్సరాల వయస్సులో కాశీలో మహామన మదన మోహన మాలవీయగారి వద్ద గాయత్రీ మంత్ర దీక్ష, యజ్ఞోపవీత ధారణ.

పదిహేను సంవత్సరాల వయస్సులో గురుసత్తా సాక్షాత్కారం. వారి నిర్దేశాలననుసరించి అఖండ దీపప్రజ్వలన, 24 సంవత్సరాల పాటు, సంవత్సరానికి 24 లక్షల గాయత్రీ మంత్ర మహాపురశ్చరణ శృంఖల ప్రారంభం. సాధనాకాలంలో గోవుకు జవలు తినిపించి, పేడలో విసర్జింపబడిన వాటిని పిండిచేసి, దానితో తయారుచేసుకున్న రొట్టెలు (గో సంస్కరిత ఆహారం) మాత్రమే స్వీకరించడం ప్రారంభం. ఈ కాలంలోనే కుండలినీ, పంచాగ్ని విద్యా సాధనల పూర్తి సిద్ధి.

చిన్నతనంలోనే స్వాతంత్ర్య సంగ్రామ సేనానిగా చురుకుగా పనిచేశారు. మూడు సార్లు జైలుకు వెళ్లారు. మాలవీయ, రఫీ, అహమ్మద్ కిద్వాయ్, శ్రీమతి స్వరూపారాణి నెహ్రూ (జవహర్‌లాల్ నెహ్రూ తల్లిగారు) దేవదాస్ గాంధీలతో పాటు అసన్‌సోల్ జైలులో ఉన్నారు.

1941, 51, 61, 71 సంవత్సరాల్లో ఆయన హిమాలయాలలో అజ్ఞాత వాసం, ప్రత్యేక సాధనలు, తపస్సు చేశారు.

వేదాలను, ఉపనిషత్తులను, బ్రాహ్మణాలను, స్మృతులను, గీతలను, యోగవాసిష్ఠాన్ని హిందీలోనికి అనువదించారు.

గాయత్రీ మహావిజ్ఞాన్ వంటి 600 మించిన పుస్తకాలను వ్రాసి ప్రచురించారు.

1971లో హరిద్వార్‌లో శాంతికుంజ గాయత్రీ తీర్థ స్థాపన.

1973 నుండి 75 వరకు ప్రాణప్రత్యావర్తన శిబిరాలు.

1974 మే, జూన్ నెలల్లో లేఖన శిబిరాలు, మహిళా జాగరణ శిబిరాలు.

1975 ఫిబ్రవరి నుండి 9 రోజుల సాధనా శిబిరాలు, నిరంతరం జరుగుతున్నాయి.

1988వ వసంత పంచమి నుండి దీప యజ్ఞాలు.

1990 జూన్ 2వ తేదీన తన చేతనను మహాప్రాణంలో విలీనం చేశారు.

## జ్యోతిర్విజ్ఞానం - సందిగ్ధం లేని ప్రామాణికత

మనుష్యునికి ప్రకృతికీ, స్వభావానికీ జ్యోతిర్విజ్ఞానంతో గాఢమైన అనుబంధం ఉన్నది. ఇందులో పిండానికీ బ్రహ్మాండానికీ, వ్యష్టికీ - సమిష్టికీ, ఆత్మకూ పరమాత్మకూ గల సంబంధం సమ్మిళితంగా అధ్యయనము చేయటం జరుగుతున్నది. గ్రహాలు, నక్షత్రాలు, తారలు మందాకినులు, నీహారికలు, మనుష్యులు, ప్రాణులు, వృక్షములు, పర్వతములు మొదలైన విశ్వబ్రహ్మాండంలోని అన్నీ గూడా ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, ఒకదాన్ని ఒకటి ఆకర్షించుకుంటూ, ప్రభావితం చేస్తున్నాయి. మానవ జీవితం మీద ఈ గ్రహనక్షత్రాలు సమ్మిళతమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. వీటిలో కొన్నిటి వల్ల కొన్ని సందర్భాల్లో కష్టాలు కలిగితే, మరికొన్ని సందర్భాల్లో కష్టాలు దూరమవుతున్నాయి. ఈ తత్త్వాలు మనుష్యుని సూక్ష్మ సంరచన మానసిక వ్యవస్థలపైన పనిచేస్తుంటాయి. అతని భావనల మీద, ఆలోచనల మీద అధికంగా ప్రభావాన్ని చూపిస్తాయి. జ్యోతిర్విజ్ఞానం యొక్క అధ్యయనం, వినియోగం వల్ల మానవజీవితంలోని అన్ని క్షేత్రాల్లోను లోతైనటు వంటి అంతరదృష్టి లభిస్తున్నది.

పూర్వకాలం నుండి జ్యోతిర్విజ్ఞానం, ఆధ్యాత్మిక విజ్ఞానంలో ఒక శాఖ గానే ఉన్నది. దీన్ని ఒక పవిత్రమైన విద్యగా భావించారు. దీని స్వరూపం స్పష్టంగా ధర్మవిజ్ఞానం మీదనే ఆధారపడి ఉండేది. ఈ విజ్ఞానం విలక్షణంగా ఛాల్డియన్, ఈజిప్షియన్, ప్రాచీన భారత, చైనా, పశ్చిమయూరప్ దేశాలలో మహత్వ పూర్ణ భూమికను నిర్వహించింది. ఆ సమయంలో దీని విశ్వసనీయత అసందిగ్ధంగా భావింపబడేది. దీని ప్రచార ప్రసారాలు షుమారుగా ప్రపంచమంతటా విస్తరించి ఉండేవి. కాని మధ్యకాలంలో జ్యోతిర్విజ్ఞానం మీద అనేక సంశయాలు తలఎత్తాయి. అజ్ఞానులు, స్వార్థపరుల చేతుల లోనికి వచ్చి ఉ. విద్య అవమానాల పాలయింది. జ్యోతిషము యొక్క మూలభూత తత్వం, మీమాంస దాని ఆధ్యాత్మిక తత్వదర్శనం గురించి ఆ కాలంలో జ్యోతిషులు పెద్దగా తెలిసిన వారు కారు.



వారు జ్యోతిష విద్యను నూతన యాంత్రిక భౌతిక విజ్ఞానంతో ముడిపెట్టి వాటి మీదనే ఆధారపడ్డారు. కేవలం ఈ సిద్ధాంతాలు దృశ్య భౌతిక జగత్తులో జరిగే సంఘటనలకే పరిమితం చేయటం జరిగింది. కెప్లర్ యొక్క జ్యోతిష విజ్ఞానం గ్రహాల చలనంపై ఆధారపడిన కారణంగా జ్యోతిషశాస్త్రానికి దుర్గతి కలిగింది.

నిజానికిజ్యోతిష విజ్ఞానం యొక్క సుదృఢమైన ఆధారం భౌతికం కాదు. అది ఆధ్యాత్మిక జగత్తుకు చెందింది. దీన్ని గ్రహించటానికి భౌతిక యంత్రవాదం, గ్రహతార, రాశి, భావాల నిర్ధారణ చేసి గుణించేవ్యవస్థ ఖగోళ విజ్ఞానంపై ఆధారపడటంతో సరిపోదు.

ఈ స్థితి నుండి కాపాడుకోటానికి అప్పుడప్పుడు కొందరు మహామనీషులు, దార్శనికులైన జ్యోతిషులు సంస్కరించటానికి ప్రయత్నించి 8వ శతాబ్దంలో హిందువుల ఖగోళ విద్య, త్రిగ్నామెట్రీపై రచింపబడి ప్రఖ్యాతి చెందిన పరిశోధనాగ్రంథం 'సిద్ధాంతస్' 13వ శతాబ్దానికి చెందిన యూరపీయ జ్యోతిషి, గీడీ చెనోటీ లాటిన్‌భాషలో వ్రాసిన గ్రంథం 'లిబర్ ఎస్ట్రానామియా' 17వ శతాబ్దంలో సుప్రసిద్ధ సంత్‌జ్యోతిషి జీస్ మోరిన్ రచించిన "ఎస్ట్రోలాజియా గోర్లికాలలో జ్యోతిష ప్రతిపాదనలు విశుద్ధరూపంలో ఆధ్యాత్మిక తాత్విక సిద్ధాంతాలపైనే చేయటం జరిగింది. జ్యోతిష విజ్ఞాన క్షేత్రంలో ఈ రచనలు ఎంతో ఉపకరిస్తాయి. ఆధునిక జ్యోతిష విజ్ఞానానికి వీటి ప్రసాదమే ఆధారం.

మూర్ధన్య జ్యోతిర్విదులు రాబర్ట్ జోలర్ తన రచన 'దలాస్ట్ కీ టు ప్రెడిక్షన్' ( అరబిక్ పార్ట్స్ ఇన్ ఎస్ట్రాలజీ) లో అరబీ జ్యోతిష తత్వం యొక్క ప్రాచీనతను అత్యంత ప్రయోజనకర, మహత్వ పూర్ణ సిద్ధాంతంపై వెలుగు ప్రసరించడం జరిగింది. అరబిక్ పార్ట్సుతో సంబంధం గల సిద్ధాంతాలు ప్రాచీన కాలం నుండి గూడా ప్రచారంలో ఉన్నాయి. అవి మానవ జీవనం యొక్క అన్ని క్షేత్రాల మీద నిండైన ప్రకాశాన్ని ప్రసరింపజేశాయి. ఈ పుస్తకంలో జ్యోతిషము యొక్క 97 మూల భూతమైన భాగాలు యివ్వటం జరిగింది. అవన్నీ ప్రాచీన కాలంలో ప్రసిద్ధి చెందినవి. ఇవిగాక 73 యితర భాగాలు కూడా ప్రచురించటం జరిగింది. వాటిలో మధ్యకాలీన విభిన్న స్రోతముల నుండి పొందినవి. ఈ గ్రంథం యొక్క ప్రత్యేకత ఏమంటే, ఇది మనుష్యుని యొక్క దివ్య స్వరూపం తెలియజేస్తుంది. జ్యోతిర్విజ్ఞానం ఆసరాతో మనుష్యుని ఆత్మతత్త్వం యొక్క గొప్పదనం వివరింపబడింది. మనిషి అంటే కేవలం రక్తమాంసాలతో తయారైన యంత్రపు బొమ్మకాదు. ఈ ధరిత్రి యొక్క మకుటమణి, ఈశ్వరుని యొక్క అవినాశ అంశ

ఆయనయొక్క ప్రియ రాజకుమారుడు. ఈ విశ్వబ్రహ్మాండంలో సమిష్టిలో కనిపించేదంతా వృష్టి రూపంలో మానవ శరీరంలో సూక్ష్మ రూపంలో కనిపిస్తుంది. సృష్టి యొక్క కణ కణంలో ప్రకాశించే స్రష్టమనుష్యుని పవిత్రమైన హృదయంలో తిష్టవేసి అతడిని ఊర్ధ్వ గామిని చేసేటందుకు గాను నిరంతరం ప్రేరేపిస్తూ ఉంటారు.

అరబిక్ పార్ట్స్ ననుసరించి జ్యోతిషం యొక్క సంపూర్ణ కళ పార్ట్స్ యొక్క కళలో యిమిడి ఉన్నది. అంక, సంఖ్యలపై యిది ఆధారపడియున్నది. జ్యోతిర్విజ్ఞానాన్ని తెలుసుకోవటానికిగాను మొట్టమొదట కార్యకారణ సంబంధ జ్ఞానం కావాలి. ప్రపంచంలోని పదార్థాలన్నీ గూడా మూల రూపంలో ఒకే తత్త్వం నుండిఉద్భవించాయి. జ్యోతిషం యొక్క ప్రథమ మూలతత్త్వం ఫస్ట్ ప్రిన్సిపుల్, ఒక అద్వితీయ చేతన సత్తా మోనడ్, (పరమాత్మ) ఈ సంపూర్ణ విశ్వబ్రహ్మాండము యొక్క సమిష్టి జీవనము యొక్క ఆధారభూత మూలతత్త్వం. దీనినే ఆధ్యాత్మ వాదులు మహర్షి మనీషులు వివిధ నామాలతో పిలుస్తారు. జ్యోతిర్విజ్ఞానము యొక్క ప్రథమ సిద్ధాంతం మనుష్యునికి ఆత్మసత్తా యొక్క మహత్వాన్ని గురించి పరిచయం చేస్తుంది. ఆత్మ సత్తాలోనే సంపూర్ణ జీవజగత్తు యొక్క విరాట్ సత్తా యిమిడియున్నది.

హర్మెటిక్ సిద్ధాంతాన్ననుసరించి సృష్టిలో విశ్వబ్రహ్మాండంలో ఏర్పడి ఉన్న నియమాలు, విధి విధానాలు అన్నీ పిండవృష్టి అంటే మనుష్యునిలో ఇమిడి ఉన్నాయి. మనుష్యుడు సృష్టి సమానమైన నియమాలతో బంధింపబడి ఉన్నారు. జీనే థియొలజీ, మండేన్ అస్ట్రాలజీ అంటే లౌకిక జ్యోతిషం మాధ్యమంతో పిండ బ్రహ్మాండాల అధ్యయనం సంయుక్తంగా జరుగుతున్నది. మనుష్యుని ప్రకృతికీ, స్వభావానికీ గాఢమైన సంబంధం జ్యోతిర్విజ్ఞానంతో కలిగి ఉండటం వల్ల ప్రాచీన దార్శనిక జ్యోతిషులు మానవప్రకృతిని అర్థం చేసుకోవటం మీద చాలా ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారు. కొందరు ప్రముఖ దార్శనిక జ్యోతిషులు, హెన్రీ కార్నీవియస్, ఎగ్రిపా, గియార్డినో బ్రూనో హెర్మిస్ త్రిసెమెజస్టస్, పికడెలా మిరుండేలా తమ తమ రచనలలో మానవ ప్రకృతి, విశ్వ బ్రహ్మాండంతో దానికి గల సంబంధం విషయంలో గొప్ప వివేచన చేశారు. వీరందరూ మనుష్యుని ఆత్మ ఒక తాత్విక అంకమని దాని ప్రకటీకరణ సూటిగా ఈశ్వరుని వల్లనే జరుగుతుందనీ అంటారు. మానవాత్మ ఒక అలౌకిక దివ్యప్రకాశం. అది అవికారి, ఏకరస, ఆత్మ నిర్భర, సర్వజ్ఞతలను గలిగి శరీరానికి భౌతికమైన పదార్థాలకు పరమైనది. ఈ మూల తత్త్వమే సరియైన అర్థంలో మనుష్యుడు.



దార్శనిక జ్యోతిషి ఎగ్రిపాతన రచనల్లో మనుష్యునికీ, విశ్వబ్రహ్మాండానికీ, మోనడ్ (పరమాత్మ) ఈశ్వరునికీ సంబంధం ఏమిటనీ ప్రశ్నిస్తూ ఈ జగత్తు యొక్క కేంద్రబిందువు ఈశ్వరుడేనని, ఆయన వల్లనే సృష్టి స్ఫురణ కలిగిందనీ అంటారు. ఈ దార్శనిక జ్యోతిషులు ప్రతిపాదించిన మరోవిషయం. ఈశ్వరుడు విశ్వబ్రహ్మాండము యొక్క కేంద్రంలో స్థితులై ఉన్నారంటారు. బ్రూనో హెర్మిస్, మిరండాలాల అభిప్రాయం. మనుష్యుడు విశ్వబ్రహ్మాండం యొక్క కేంద్రంలో నిలిచి ఉన్నాడని అందువల్ల ఈశ్వరుడు, మనుష్యుడు యిద్దరూ సమానత కలిగి ఒకరికొకరు ప్రతిరూపాలేనని, ఇద్దరి అనురూపత సంగమస్థలి మనుష్యుని హృదయమే నంటారు. ఇదే జగత్తు యొక్క కేంద్రం గూడా. ఈశ్వరుడు, మనుష్యుడు విశ్వబ్రాహ్మాండములలో స్వరూపతః అభిన్నత, సమరూపత, మూలభూత ఏకత ఉండటం వల్లనే సర్వధర్మములలోను, తత్వదర్శనాలలోను హృదయం యొక్క పవిత్రత, శుచితలకు ప్రాధాన్యతను యివ్వటం జరిగింది.

జ్యోతిర్విదుల ననుసరించి మనుష్యుని జన్మరాశి హృదయం ఆకృతిలో చిత్రింపబడుతుంది. ఈ మైక్రోకాసం విశ్వబ్రహ్మాండంలో స్వర్గలోకమైనట్లుగానే ఈ విశ్వబ్రహ్మాండమంతా మనుష్యుని హృదయంలో ఇమిడి ఉన్నది. అదే విధంగా మనుష్యుని జన్మ పత్రికను తయారుచేసినా, అతడు జన్మ, పునర్జన్మ, తీసుకునే సమయం, ఆకాశకీయ రాశి అతడి హృదయంయొక్క ప్రతిమూర్తి అవుతుంది. ఈ మనుష్యుని రాశులు, అంకములు, పునర్జన్మ తీసుకునే మనుష్య విశేషము. విశ్వబ్రహ్మాండము, హృదయం యొక్క సంకల్ప, ఇచ్ఛల ప్రతిమూర్తి గూడా అవుతాయి.

ఖగోళ విజ్ఞానంలో ఆకాశకీయ భౌతిక నక్షత్రాలు, గ్రహాల యొక్క అధ్యయనం చేయబడుతుంది. జ్యోతిష విజ్ఞానంలోనైతే, మనుష్యుని హృదయంలోగల గ్రహముల, నక్షత్రాల, అధ్యయనం చేయబడుతుంది. అంటే మానవుని హృదయంలో గల ఆంతరిక గ్రహాల తారలగతియొక్క సమయాన్ని సూచించటానికి గూడా భౌతిక నక్షత్రాల ఉపయోగం జరుగుతుంది. ఈ తథ్యం తెలియకుండా ఎవరూ జ్యోతిర్విజ్ఞానం యొక్క సిద్ధాంతాలను కూలంకషంగా హృదయంగమం చేసుకోలేరు.

మానవ జీవాత్మ యొక్క కేంద్రం హృదయం, సృష్టి కేంద్రాన్ని పోలి ఉండటం కారణంగా సంకల్పస్థలమైన హృదయంలో పలు రకాల విశ్వబ్రహ్మాండానికి సంబంధించిన ఘటనా చక్రం రాజనైతిక, వాతావరణ సంబంధ ప్రాకృతిక ప్రకోప,

జన్మక్రమములో అంతాలు, **ఆధ్యాత్మిక, ధార్మిక పరివర్తన** సంప్రదాయాల ఆటుపోట్లు **యుగపరివర్తన** మొదలైనవి. అదే విధంగా వ్యక్తిగత మానవ జీవన ఘటనాక్రమం ఉదయిస్తూ ఉంటాయి. వ్యక్తి మరియు జగత్తులో అవి ఉదయించటం వల్ల పలురకాల కోరికలు, నిర్ధారింపబడిన ఈశ్వరీయ నియమాల ననుసరించి ఎప్పటికప్పుడు ప్రకటితం అవుతూ ఉంటాయి. ఈ నిర్ధారింపబడిన నియమాల దృశ్యం దర్శనం యిస్తూ ఉంటుంది. దాని తరహా వ్యవస్థిత రూపంలో సౌరమండల సమస్త గ్రహాలూ తన యొక్క సూర్యుని విశ్వబ్రహ్మాండం యొక్క సూర్య, మహాసూర్యుల చుట్టూ ప్రదక్షణం చేస్తూ ఉంటాయి. ఈ క్రమం హిందువుల యొక్క కర్మసిద్ధాతం పైన కూడా ఆధారపడి ఉంటుదది.

మనుష్యునికి శరీరం ఉన్నట్లుగానే జగత్తుకు కూడా ఒక విరాట్ శరీరం ఉన్నది. దాని వివిధ భిన్నతలు మూల భూతమైన ఏకత్వంతో కూడా స్ఫుటంగా కనిపిస్తాయి. అవి అన్నీ గూడా గణిత స్వరూపంలోనే (అంకం) ఉంటాయి. ఈ అంకములతో అన్ని పదార్థాల స్వరూపం, వ్యవహారం, కార్యవిధి అంచనా. సృష్టి లోపల లభించే సామంజస్యము, సువ్యవస్థ పునాది రూపంలో సంఖ్యాపరంగా ఉంటుంది. అందువల్ల గూఢమైన రహస్యమయమై జ్యోతిర్విజ్ఞానం గూడా సంఖ్యా అంకముల పైన ఆధారపడి ఉన్నది.

ప్రఖ్యాత జ్యోతిర్విదులు, దార్శనికులైన బోతియస్ రచించిన 'ఫస్ట్ నేచర్ ఆఫ్ ది తింగ్స్' లో ఆయన అంటారు, ప్రథమ అనాది సత్తావల్ల సృష్టిలోని అన్ని పదార్థాల యొక్క సంరచన జరిగింది. దానివల్ల మనకు అర్థమయ్యేది వాటి సంరచన సంఖ్య యొక్క అనుపాతంతో జరిగింది. అని. వాస్తవరూపం ఆ స్రష్ట యొక్క ఆద్య స్వరూపమే. అది జగత్తు రూపంలో తన అభివ్యక్తీకరణం, అంకముల అనుపాతంతో చేస్తుంది. సుప్రసిద్ధ దార్శనికులు, జ్యోతిషవేత్త జాన్‌డీ ఈ సంబంధంగా తన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ వ్రాస్తారు. సంఖ్యకు త్రిగుణ స్వరూపం ఉన్నది. మొదటి స్వరూపం సృష్టికర్తలోను, రెండవ స్వరూపం ప్రాణులన్నిటిలోను, మూడవ స్వరూపం దేవదూతలు, దివ్యాత్మలు అంతేగాక మనుష్యుని ఆత్మలోనూ ఉన్నది. మనుష్యుని ఆత్మతో అంక సంఖ్యలకు గట్టి సంబంధం ఉన్నది. గొప్ప ప్రభావం ఉన్నది. కొందరు ప్రాచీన దార్శనికులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఆత్మకు అంక స్వరూపాన్ని యిచ్చారు. జాన్‌డీ అభిప్రాయం. సృష్టియొక్క ఆరంభంలో ఈశ్వరుని విజ్ఞానం యొక్క ఫల స్వరూపం జగత్తు యొక్క అన్ని పదార్థాల యొక్క ఉత్పత్తి సువ్యవస్థిత రీతిలో జరిగింది. గ్రహాలు, నక్షత్రాలు, తారలు, రాశులు,



మనుష్యులు, పరమాణువులు ఒక దానితో ఒకటి అవిభాజిత, రూపంలో ఒకటే. వాటి అనుభూతి ఒక శుద్ధ, పూర్ణ సత్తారూపంలో మాత్రమే కలుగుతుంది. అంకముల ఆదిరూపానికి మహత్వం ఉన్నది. దాని ననుసరించి సృష్టి రచన జరిగింది. అందువల్ల అంకసృష్టి జగత్తు యొక్క విభిన్నతలు, అనేకతలను ప్రకటించే మీడియం, దాని నిమిత్తం వల్ల మూల చేతనా స్వరూపమైన దివ్యప్రకాశశక్తి గ్రహరాశుల రూపంలో తనంతట తానుగా రూపాంతరం చెందుతుంది. ఈ అనంత ప్రకాశమే ప్రాణమును ప్రజ్వలింప జేస్తుంది. అదే విధంగా ప్రాణమును శాశ్వతమైన అనంత సత్తాతో జోడిస్తుంది. ఈ మొత్తం పని ఒకటి నుండి పది వరకు సంఖ్యలతో పూర్తవుతుంది. మరోవిధంగా చెప్పాలంటే సృష్టి యొక్క సంపూర్ణ రచనాక్రమం దాని ప్రకటీకరణం పది చరణాలలో పూర్తవుతుంది. ఈ అంకముల వల్ల మనకు విదితమవుతుంది. ఏ విధంగా అజ్ఞాత అవ్యక్త స్రోతంతో మూల ఉద్గమం ప్రజ్ఞేయ స్రోతంలోనే ఉండి ఉండాలి.

నిజానికి సృష్టి రచనా క్రమాన్ని అర్థం చేసుకోవటం, మానవీ ఆత్మ సత్తా యొక్క విరాట్ స్వరూపాన్ని దర్శించటం , దాని గౌరవ, గరిమలను హృదయం గమం చేసుకోవటం, దాన్ని సదుపయోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో జ్యోతిర్విజ్ఞానం రచియింప బడింది. కాని ప్రస్తుతం జ్యోతిష శాస్త్ర స్వరూపమే మారిపోయింది. నేడు, రేపు అమలులో ఉన్న ఫలిత జ్యోతిషం, అంకజ్యోతిషం ఆధారంగా ప్రజలకు వారి భవిష్యత్తును చెప్పటం, గ్రహ నక్షత్రాల చెడు ప్రభావాన్ని భూతద్దంలో చూపి భయపెట్టటం, సొమ్ము చేసుకోవటం ఈనాటి జ్యోతిషులకు పరిపాటిగా మారిపోయింది. ఈ మీడియం పూర్తిగా ధనసంపాదనకే ఉపయోగపడే స్థితికి దిగజారిపోయింది. ఇది ప్రజలకు లాభం కలుగజేయక పోగా, మానసికంగా వారికి వేదన కలుగజేస్తున్నది. దాంతో పాటు వారిని కొల్లగొట్టటం జరుగుతున్నది.

నిజానికి,గ్రహ నక్షత్రాల్లో గానీ, పదార్థాలలోగాని, మంచి చెడులంటూ ఏమీ లేవు. వాటి ఆకర్షణ శక్తులతో మాత్రం మనుష్యులకు మంచి, చెడు పరిణామాలను వారికి కలిగిస్తున్నాయి. దృఢసంకల్పం కలిగిన వ్యక్తి వాటి చెడు ప్రభావాల నుండి రక్షించుకోగలడు. కాని బలహీనుడైన వ్యక్తి వాటితో బాధపడతాడు. సఫలత, అసఫలత, సుఖ దుఃఖాలు మనుష్యుని ఆలోచనా విధానంలో గల మంచి చెడుల యొక్క పరిణామాలు మాత్రమే. వాటిని అనుసరించి గ్రహ, నక్షత్రాల ప్రభావం పడుతుంది.

సత్యం - ప్రేమ - న్యాయం

# గాయత్రీ యజ్ఞ మహత్వం

- పం. శ్రీరామశర్మ ఆచార్య

యజ్ఞం భారతీయ సంస్కృతికే మూలస్తంభంగా మనం చెప్పుకోవాలి. హిందూ ధర్మానికీ మతానికీ ఆధారశిలలు గాయత్రి, యజ్ఞం. వాటికి సాటి వేరొకటి లేదు. మనదేశంలో ఏ శుభాశుభ సందర్భాలలో నైనా యజ్ఞం తప్పక చేయవలసిందే. పుట్టినది మొదలుగా అంత్యేష్టి వరకూ 16సంస్కారములు జరపాలి. వీటన్నిటిలోను హవనం తప్పనిసరి. శిశువు జన్మించినపుడు రక్షణ కొరకు సూతక నివృత్తికి ఇండ్లలో అఖండాగ్నిని స్థాపన చేయాలి. నామకరణం, ఉపనయనం, వివాహం మొదలైన అన్ని సందర్భాల్లోనూ హవనం చేస్తాం. చివరికి శరీరాన్ని వదలినా దానికి అగ్ని సంస్కారం చేస్తాం. అది గూడా ఒక యజ్ఞమే. అప్పుడు గూడా వేదమంత్రాలతో విధిపూర్వకంగా శరీరాన్ని యజ్ఞభగవానునికి అర్పణ చేయాల్సిందే.

యజ్ఞం భారతీయ ధర్మానికి పునాది. ఆత్మసాక్షాత్కారం స్వర్గం, సుఖం, బంధవిముక్తి మనోశుద్ధి, పాపాలకు ప్రాయశ్చిత్తం, ఆత్మబలం, రిద్ధి, సిద్ధులు, వేటినైనా పొందటానికి కేంద్రబిందువు యజ్ఞం. యజ్ఞంలోమనిషికి అనేక ఆధ్యాత్మిక, భౌతికాలైన సుఖపరిణామాలు లభిస్తాయి. వేదమంత్రాలతో పాటు శాస్త్రోక్తమైన హవిద్రవ్యాలతో హవనం చేసినపుడు ఒక దివ్యమైన వాతావరణం ఏర్పడుతుంది. ఆ వాతావరణంలో కూర్చున్నంత మాత్రానే రోగంతో ఉన్న వారి రోగాలు నశిస్తాయి. చరక మహర్షి అంటారు. 'ఆరోగ్య ప్రాప్తిని కోరుకునే వారు విధిపూర్వకంగా హవనం చేయాలి' అని. బుద్ధిని శుద్ధి చెయ్యటంలో గూడా యజ్ఞంలో అపూర్వమైన శక్తి ఉన్నది. మస్తిష్కం బలహీనంగా ఉన్నా, బుద్ధిమలినంగా ఉన్నా, ఎటువంటి మానసిక దౌర్భల్యాలున్నా యజ్ఞం చేసి పోగొట్టుకోవచ్చు. యజ్ఞం వల్ల ప్రసన్నులైన దేవతలు మనుష్యులకు ధనాన్ని వైభవాన్ని సౌభాగ్యాన్ని, సుఖసాధనాలను ప్రసాదిస్తారు. యజ్ఞం చేసేవారికి దరిద్రం ఎన్నడూ రాదు. యజ్ఞం చేసే స్త్రీ పురుషులకు బలవంతులు, బుద్ధిమంతులు, సుందరులు, దీర్ఘజీవనులైన సంతానం కలుగుతారు. దశరథ మహారాజుకు యజ్ఞం చేయటం వల్లనే నలుగురు కుమారులు పుట్టారు. గీత మొదలైన శాస్త్రాలలో యజ్ఞం తప్పనిసరిగా చేయవలసిన కర్మకాండగా చెప్పారు. యజ్ఞం చేసేవారికి ఇహలోకంలో, పరలోకంలో గూడా

5]



సద్గతి కలుగుతుంది. యజుర్వేదంలో యజ్ఞంలో త్యాగం చేసిన వారికి పరమాత్మ గూడా త్యాగం చేస్తాడని ఉన్నది. యజ్ఞం చేయటం వల్లనే సామాన్య మానవులకు దేవయోని లభిస్తుంది. స్వర్గానికి అర్హత పొందుతారు. యజ్ఞాన్ని కామధేనువుతోను, స్వర్గానికి నిచ్చెనగాను పోలుస్తారు. యజ్ఞం చేసేవారి ఆత్మలో ఈశ్వరీయ ప్రకాశం ఉత్పన్నమవుతుంది. స్వల్పమైన ప్రయత్నంతోనే సద్గతికి ద్వారాలు తెరుచుకుంటాయి. ఆత్మసాక్షాత్కారం, ఈశ్వరప్రాప్తి రెంటికీ యజ్ఞం అమోఘమైన సాధనం. యజ్ఞంలో అమృతవర్షం కురుస్తుంది. దానివల్ల అన్నం, పశువులు, వనస్పతులు, పాలు, ధాతువులు, ఖనిజాలు మొదలైనవి ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. ప్రాణుల పోషణ జరుగుతుంది. యజ్ఞం వల్ల ఆకాశంలో అదృశ్యరూపంతో సద్భావనాపూర్వక మైన సూక్ష్మ వాతావరణం ఏర్పడి, దానివల్ల ప్రపంచంలో వ్యాపించి ఉన్న ఎన్నో రకాల రోగాలు, శోకం, భయం, క్లేశం, కలహాలు, ద్వేషం, అన్యాయం, అత్యాచారం నశించిపోతాయి. ప్రజలందరూ ప్రేమతో సుఖ, శాంతులతో జీవిస్తారు.

ప్రాచీన కాలంలో ఋషులు యజ్ఞాల వల్ల కలిగే లాభాలను చక్కగా గ్రహించారు. అందువల్ల లోక కల్యాణం ఆవశ్యకతను భావించి, తమ జీవితంలో మూడవ వంతుసమయాన్ని యజ్ఞ నిర్వహణలోనే గడిపేవారు. తాము స్వయంగా యజ్ఞాలు చేస్తూ, ఇతరుల చేత చేయించటమే వారికి ముఖ్యమైన కార్యక్రమం. ఇంటింటా యజ్ఞాలు జరుగుతున్న రోజుల్లో భారతభూమి స్వర్గసంపదలకు స్వామిని, ఇప్పుడు యజ్ఞాలు చేయటం మానివేసి నందువల్ల దుర్గతి కలుగుతున్నది.

వేదాల్లో యజ్ఞాగ్ని ప్రశంస, ప్రార్థన చాలాచోట్ల కనిపిస్తుంది. ఈ ప్రశంస, ప్రార్థనల్లో యజ్ఞంలో ఇమిడిఉన్న శక్తుల గురించి, లాభాల గురించి వర్ణింపబడినది. వీటిని బట్టి మనకు తెలిసేది యజ్ఞాగ్ని ఎంత ఉపయోగకరమైనదీ ఎంత గొప్పతనంతో నిండినదీ అటువంటి ప్రార్థనలు కొన్నిటిని చూద్దాం.

**శివోనామాసి స్వధితిస్తే పితానమస్తే ఉ అస్తు మామా హిగ్ంసీః**
**నివర్తయా మ్యాయుషే ఉన్నాద్యాయ ప్రజననాయ రాయస్పోషాయ**
**సుప్రజాస్త్వాయ సువీర్యాయ** - యజు -3/63

అర్థం : హే యజ్ఞ! నీవు నిశ్చయంగా కల్యాణకారివి. స్వయంభూ పరమేశ్వరుడు నీకు తండ్రి. నీకు నమస్కారం. నీవు మమ్మురక్షించు. దీర్ఘాయువు. ఉత్తమమైన ఆహారము, శక్తి ఐశ్వర్యము, సమృద్ధి, శ్రేష్ఠమైన సంతతి, మంగళోన్ముఖములైన

బల, పరాక్రమాల కొరకు మేము శ్రద్ధా, విశ్వాసపూర్వకంగా నీ సేవ చేస్తాము.

**త్వామగ్నే యజమానా అనుద్యూన విశ్వావసు**
**దధిరే వార్యాణి త్వయా సహ ద్రవిణ మిచ్ఛ మానా**
**వ్రజం గోమంత ముశిజో వివవ్రుః** - యజు -12/28

అర్థం : హే అగ్నిదేవ! సదాయజ్ఞం చేసే సద్గృహస్తు ఎల్లప్పుడూ శ్రేష్ఠమైన సంపదలకు అధిపతి అవుతాడు. అతడు ఈ యజ్ఞపురుషుని ప్రభావంతో జ్ఞానుల సత్సంగంతో పాటుగా ధనాన్ని పొందుతూ ఉంటాడు.

**పునస్త్వాదిత్యా రుద్రావసవః సమింధతాం పునర్బ్రహ్మాణో**
**వసునీధ యజ్ఞైః, ఘృతేనత్వం వర్ధయస్వ సత్యాః సంతు**
**యజమానస్య కామాః** - యజు -12/44

అర్థం : హే! ఐశ్వర్యమును ప్రాప్తింపజేయు యజ్ఞాగ్నే! నీవు ఈ యజ్ఞకర్త, ఆదిత్యయజ్ఞ, వసుయజ్ఞ, రుద్రయజ్ఞ ముల ద్వారా పదే పదే ప్రదీప్తం చేయి. ఈ యజ్ఞములతో నీవు నీ తేజస్సు యొక్క అభివృద్ధి చేసి యజ్ఞకర్తల యొక్క కామనలను నెరవేర్చుటకు సమర్థుడవు కమ్ము!

**అయమగ్నిః పురీష్యో రయిమాన్ పుష్టి వర్ధనః**
**అగ్నే పురీష్యా భిద్యుమ్న మభి సహ్య ఆయచ్ఛస్వ** - యజు -3/40

అర్థం : ఈ యజ్ఞాగ్ని వర్షాలను కురిపిస్తుంది. ధనాన్ని ఇస్తుంది. పుష్టిని, శక్తిని పెంపొందిస్తుంది. హే పురీష్యాగ్నే! నీవు మాకు అన్ని వైపులా బలాన్నీ, యశస్సును విస్తరింపజేయి.

**తిగ్మం శద్ధామ విరాజతి వాక్పతంగాయధీ యతే**
**ప్రతివస్తోరహ ద్యుభిః** - యజు -3/8

అర్థం : ఈ యజ్ఞాన్ని ప్రతిదినం చేస్తే అతడు తన ప్రదీప్త జ్వాలలతో గూడి నిరంతరం యజ్ఞకర్త అంతరంగంలో వెలుగొందుతూ ఉంటాడు. అటువంటప్పుడు ఎట్టి అంధకారం, అసురులు, అజ్ఞానం ఉండటానికి అవకాశమేది? నిజమైన యజ్ఞకర్త ఒకరోజు సంపూర్ణాంధకారం, అజ్ఞానాల నుండి విముక్తుడై దివ్యమైన పరమాత్మ చరణాలను చేరుకుంటాడు.



**శర్మాస్య వధూ తగ్ం రక్షేవధూతా రాతయో దిత్యా**
**స్త్వగసి ప్రతిత్వాది తిర్వేత్తు అద్రి రసి వానస్పత్యో**
**ప్రవాసి పృథుబుధ్నః ప్రతిత్వాదిత్యా స్త్వగ్వేతు** - యజు -1/14

అర్థం : హే యజ్ఞ! నీవు సుఖకారకుడవు. ఆశ్రయం తీసుకోటానికి యోగ్యుడవు. నీ వల్ల రోగాలు నశిస్తాయి. రోగాలు తెచ్చే సూక్ష్మజీవులను ధ్వంసం చేస్తావు. నీవు భూమికి కవచం వలె రక్షణ నిస్తావు. నీవు పైరు పచ్చదనంతో నిండిన వనస్పతులచే అచ్ఛాదింపబడిన పర్వతంతో పోలిన సుందర, సౌభాగ్యవంతుడవు, హితకారివి కమ్ము! నీవు ఈ సువిస్తృతమైన ఆకాశంలో జలముతో నిండిన వర్షాభిముఖ మేఘము కమ్ము!

**ధాన్యమసి ధినాహిదేవాన్ ప్రాణాయ త్వోదానాయ**
**త్వావ్యానాయ త్వా, దీర్ఘామను ప్రసితి మాయుషే ధాం**
**దేవో వః సవితా హిరణ్యపాణిః ప్రతిగృహ్ణాత్వ చ్ఛిద్రేణ**
**పాణినా చక్షుషే త్వా మహీనాం పయో ఽసి** - యజు -1/20

అర్థం : హే యజ్ఞ! నీవు దేవతలకు ధాన్యమవు (భోజనం). ఇప్పుడు ఈ హవిస్సుల ద్వారా వారిని ప్రసన్నుల జేయుము. వాటివల్ల వారు ప్రసన్నులై యజ్ఞకర్తకు సుఖమును, శుభమును కలుగజేయుదురు గాక! మేము మిమ్ము ప్రాణ, ఉదాన, వ్యానాది ప్రాణములందును, ఆయువు నందును, జీవనమును విస్తృతమైన ఉన్నతి చేసేటందుకు గాను ధారణ చేస్తున్నాము. తమ అనుగ్రహంతో ఈ సర్వవస్తువులను మాకు లభింపజేయుము.

**ఆదిత్యై వ్యుందన మసి విష్ణోస్తుపో స్యూర్ణా మ్రదసం**
**త్వా స్తృణామి స్వాసస్థాం దేవేభ్యో భువపతయే స్వాహా!**
**భువన పతయే స్వాహా! భూతానాం పతయే స్వాహా** - యజు -1/2/2

అర్థం : హే యజ్ఞ! నీవు పృథివిని సించనం చేస్తావు. అంటే భూమిపై నివశించేవారికి సర్వాంగీణ అభ్యున్నతి, కల్యాణాల అమృతంతో అభిషించనం చేస్తావు. హే దేవతలకు సుఖప్రద మైన స్థితిని కలిగించు, రక్షణ కలిగించు యజ్ఞమా! నీవు సువిస్తృతం, సూక్ష్మాతి సూక్ష్మము కావడం కోరుకుంటున్నాం.

# గీతలో యజ్ఞ మహిమ

**సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః**
**అనేన ప్రసవిష్యధ్వ మేషవోత్విష్ట కామధుక్** – గీత –3/10

అర్థం : కల్పము యొక్క ప్రారంభంలో ప్రజాపతి యజ్ఞంతో పాటు ప్రజలను సృష్టించాడు. యజ్ఞంతో మీరు అభివృద్ధి చెందండి. యజ్ఞం చేసి దేవతలను తృప్తిపరచి వారి వల్ల మీరు కోరిన కోరికలను తీర్చుకోండి అని చెప్పాడు.

**దేవాన్భావయ తానేన తే దేవా భావయంతు వః**
**పరస్పరం భావయంతః శ్రేయః పరమవాప్స్యథ** – గీత –3/11

అర్థం : ఈ యజ్ఞంతో దేవతలను ఉన్నతి చేయండి. ఆ దేవగణములు మీకు ఉన్నతిని కలిగిస్తారు. పరస్పరం ఉన్నతి చేస్తూ శ్రేయస్సును పొందవచ్చు.

**ఇష్టా న్భోగాన్హివో దేవా దాస్యంతే యజ్ఞ భావితాః**
**తైర్దత్తాన ప్రదాయై భ్యో యోభుంక్తే స్తేన ఏవసః** – గీత –3/12

అర్థం : యజ్ఞ భావితులైన దేవగణములు ప్రజలకు ఇష్టభోగప్రదానం చేస్తారు. వారి ద్వారా ఇవ్వబడిన భాగములను ఎవడైతే తాను ఇవ్వకుండా అనుభవిస్తాడో వాడు ఖచ్చితంగా దొంగయే.

**అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్న సంభవః**
**యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మ సముద్భవః** – గీత –3/14

అర్థం : ప్రాణులన్నీ అన్నంతో పుడతాయి. అన్నము యొక్క ఉత్పత్తి పర్జన్యం (వృష్టి) వల్ల జరుగుతుంది. వృష్టి యజ్ఞం వల్ల జరుగుతుంది. యజ్ఞమైతే కర్మ వల్లనే ఉత్పన్న మవుతుంది.

**యజ్ఞ శిష్టామృత భుజో యాంతి బ్రహ్మ సనాతనమ్**
**నాయం లోక్యో స్త్వ యజ్ఞస్య కుత్యోన్యః కురుసత్తమ** – గీత –4/31

అర్థం : హే కురుశ్రేష్ఠ! యజ్ఞముల పరిణామ రూపం అమృతము ననుభవించు యోగి గణము సనాతన బ్రహ్మమును పొందుతారు. యజ్ఞము చేయని వారికి ఇహలోకంలో గూడా సుఖం ఉండదు. పరలోకం సంగతి చెప్పేదేముంది?

**అహం క్రతురహం యజ్ఞః స్వధాహమహమౌషధమ్**
**మంత్ర్యో హమే వాజ్య మహమగ్ని రహం హుతమ్** – గీత –6/16



అర్థం : భగవానుడంటున్నాడు. శ్రౌత కర్మనేను. యజ్ఞం నేనే. స్వధా నేనే. ఔషధి నేనే. మంత్రం నేనే. ఆజ్యం (ఘృతం) నేనే. అగ్నిని నేనే. హవన రూపమైన క్రియను గూడా నేనే.

**యజ్ఞదానతపః కర్మ సత్యాజ్యం కార్యమేవతత్**
**యజ్ఞోదానం తపశ్చైవ పావనాని మనీషిణామ్** – గీత –18/5

అర్థం : యజ్ఞ, దాన, తపో రూపమైన కర్మను విడువరాదు. అంతేగాక ఆ కర్మ చేయదగినది. చేయటం కర్తవ్యం కూడా. యజ్ఞ, దాన, తపములు మూడు మనీషులను పవిత్రం చేసేవి.

# ఉపనిషత్తులలో యజ్ఞ రహస్య వర్ణన

కఠోపనిషత్తులో మొదటి అధ్యాయం మొదటి వల్లిలో యమ, నచికేత సంవాదంలో యజ్ఞములు స్వర్గప్రాప్తికి మొదటి సాధనంగా చెప్పబడింది.

నచికేతుడు యమధర్మరాజు నడుగుతాడు. :–

**సత్వమగ్నిగ్ం స్వర్గ మధ్యేషి మృత్యోప్రబ్రూహిత్వగ్ం**
**శ్రద్ధా నాయమహ్యామ్ స్వర్గలోకా అమృతత్వం భజంత**
**ఏత ద్వితేయేన వృణోవరేణ** –3/13

అర్థం : హే మృత్యు దేవ! స్వర్గప్రాప్తికి సాధన రూపం అగ్ని ని (యజ్ఞప్రక్రియను) చక్కగా నెరుగుదును. ఇప్పుడు తమరు ఆ అగ్ని విద్యను శ్రద్ధాళువునైన నాకు వివరించి చెప్పండి. దేనిని తెలిసి లోకులు స్వర్గ లోకంలో నివశిస్తూ అమృతత్వాన్ని పొందుతారు? ఇది నేను మిమ్ములను అడిగే నా రెండవ వరం.

**ప్రతే బ్రవీమి తతుమే నిబోధ స్వర్గ్య మగ్ని నచికేతః**
**ప్రజానన అనంత లోకాప్తి మథో ప్రతిష్ఠాం విద్ధిత్వ మేతు**
**నిహితం గుహాయామ్** –3/14

అర్థం :హే నచికేతా! స్వర్గదాయిని యైన అగ్ని విద్య (యజ్ఞవిధిని) చక్కగా తెలిసిన నేను నీ కొరకు దానిని చక్కగా వివరిస్తాను. దాన్ని నానుండి చక్కగా తెలుసుకో. నీవు ఈ విద్యను అనంత లోకప్రాప్తిని కలిగించేదిగాను, దాని ఆధార స్వరూపం బుద్ధి రూపమైన గుహలో ఉన్నట్లుగా తెలుసుకో.

యజ్ఞవిద్యను , యజ్ఞప్రకరణం యొక్క సమస్త విధులను చెప్పిన తరువాత యమరాజు అగ్ని విద్య ఫలితాన్ని చెప్పారు.

**త్రిణాచి కేతా స్త్రిభి రేత్య సంధిం త్రికర్మ కృత్తరతి జన్మమృత్యు బ్రహ్మజజ్ఞం దేవమీద్యం విదిత్వా నిచాయ్యే మాగ్ం శాంతి మన్యంత మేతి** –3/17

అర్థం : ఈ అగ్నిని శాస్త్రోక్తమైన రీతిలో మూడుసార్లు అనుష్టానం చేసిన వాడు ఋగ్, యజు, స్సామములనే మూడు వేదములతో పాటు సంబంధం జోడించి, యజ్ఞ, దాన, తపో రూపములైన మూడు కర్మలనూ చేస్తూ ఉండేవాడు జన్మ– మరణ చక్రం నుండి తప్పించుకుంటాడు. బ్రహ్మ నుండిఉత్పన్నమైన సృష్టిని తెలిసిన వాడు స్తవనీయమైన ఈ అగ్నిని చక్కగా తెలిసి దానిని సరియైన రీతిలో చయనం చేసి నాకు లభించిన అనంతశాంతిని పొందుతాడు.

ముండకోపనిషత్తు 2వ ఖండం 5వశ్లోకం

**ఏతేషు యశ్చరతే, భ్రాజమానేషు యథాకాలం చాహుతయో హ్య దదాయన్ తం నయన్త్వే తాః సూర్యశ్య రశ్మయో యత్ర దేవానాం పతిరేకోధి వాసః**

అర్థం : ఏ అగ్ని హోత్రియైనా ఈ దేదీప్య మానమైన జ్వాలలో సరియైన సమయంలో అగ్నిహోత్రం చేస్తే, ఆ అగ్నిహోత్రిని నిశ్చయంగా తనతో పాటు తీసుకుని ఈ ఆహుతులు సూర్యకిరణములై అతడిని స్వర్గలోకానికి తీసుకుపోతాయి. అక్కడ దేవతల యొక్క అధిపతి నివాసం చేస్తాడు.

సరస్వతీ ఉపనిషత్తులో 14 లో 'యజ్ఞం వష్టుధియా వసుః' అని ఉన్నది. దాని తాత్పర్యం యజ్ఞంతో ఐశ్వర్యం లభిస్తుంది అని. తరువాత 17లో 'యజ్ఞ దధే సరస్వతీ' అని ఉన్నది. దానివల్ల తెలిసేది, యజ్ఞంతోనే సరస్వతి ప్రసన్నమవుతుందని.

## రామాయణంలో యజ్ఞ చర్చ

రామాయణంలో యజ్ఞమహత్వం, విశదంగా వర్ణింపబడింది. పుత్రకామేష్టి చేయటం వల్లనే దశరథ మహారాజుకు నలుగురు పుత్రులు జన్మించారు. రామచంద్రమూర్తి తన అవతారం యొక్క శ్రేయస్సును యజ్ఞభగవానునికే ఇస్తారు.



యజ్ఞమే రామావతారానికి జనకుడు. పుత్రులు కావాలనే కోరికతో ప్రేరితుడై దశరథుల వారు పుత్ర కామేష్టి యజ్ఞం చేశాడు. అతని కోరిక సత్ఫలితాల నిచ్చింది. తులసీ రామాయణంలో ఈ విధంగా వర్ణించారు.

'ఏక్‌బార్ భూపతి మన మాహీ, భోగలాని మోరే సుత నాహీ, గురుగృహ గయవు చరణలగి కరివినయ విశాలా,శృంగీ ఋషి హివశిష్ఠ బోలా వా , పుత్రకామ శుభయజ్ఞ కరావా, భగని సహిత ముని ఆహుతి దీన్హే, ప్రగటే అగిని చరుకర లీన్హే, యహ హవి భాంటి దేహు నృప జాయీ, జధా జోగ జేహి భగబనాయీ, త బహిరాయ ప్రతినారీ బులాఈ, కౌసల్యాది తహ చలి అయీ అర్ధ భాగ కౌశల్యా హిందీన్హా, ఉభయ భాగ అధేకరలీన్హా కైకేఈ కహోనృపసో దయ ఊ, రహస్యో ఉభయ భాగ పునిభయ కౌశల్యా కైకేయి హత ధరి, దీన్హి సుమిత్ర హిం మనప్రసన్న కరి, ఏహిబిధి గర్భ సహిత సబరానీ, భీ ఈ హృదయ హీ రషిత సుఖభారీ

రాక్షస పతి రావణునకు గూడా యజ్ఞ శక్తి మీద పూర్ణ విశ్వాసం ఉన్నది. దాన్ని ప్రకటిస్తూ తన అనుచరులను ఎక్కడ యజ్ఞం జరుగుతున్నట్లు కనిపిస్తే అక్కడ విఘ్నం కలిగించి నాశనం చేయమని ఆదేశమిస్తాడు.

సునహ సకల రజనీ చరజాథా, హమరే బైరీ విబుధ వరూధా, తినకర మరన ఏక విధి హో ఈ, కహహు బుఝా ఈ సునహ అబుసో ఈ, ద్విజ భోజన మఖ హోమ సరాధా, సబకై జా ఈ కరహు తుమా బాధా। ఛుదా ఛీన బలమీన సుర, సహజె హిమిలి హహి ఆయీ, తబమారిహ కె ఛాడి హఉ, భలీ భాంతి అపనాఈ ।

విశ్వామిత్ర మహర్షి యజ్ఞం నాశం చేయటంలో అసురులు భారీగా విఘ్నాలు సృష్టించారు. యజ్ఞసంరక్షణ కొరకు విశ్వామిత్రుడు దశరథుని వద్దకు పోయి రామలక్ష్మణులను పంపమని కోరాడు. వాల్మీకి రామాయణంలో ఈ ఘట్టము మధురంగా వర్ణింపబడింది.

**అహం నియమ మాతిష్ఠే విధ్యర్థం పురుషర్షభః**
**తస్య విఘ్నకరోద్వైతు రాక్షసౌ కామ రూపిణౌ** – 4

**నృతశ్రమో నిరుత్సాహస్త స్మాద్దేశా దపాక్రమే**
**వచమే క్రోధ ముత్సు ష్టం బుద్ధి ర్భవతి పార్థివ** – 7

**తథాభూత హిసా చర్యాన శాపస్తత్ర ముచ్యతే**
**స్వపుత్రం రాజశార్దూల రామం సత్యపరాక్రమం** -8
**కాకపక్ష ధరం వీరం జ్యేష్టం మే దాతు మర్హసి** -9

వాల్మీకి రామాయణం ఆదికాండ 16వ సర్గ

అర్థం : విశ్వామిత్రుడు దశరథునితో అంటాడు 'రాజా ప్రస్తుతం నేను ఒక మహాయజ్ఞాన్ని చేస్తున్నాను. కామరూపులైన ఇద్దరు రాక్షసులు దానిని పూర్తి చేయనీయటం లేదు. యజ్ఞం పూర్తి కాకపోతే కేవలం శ్రమ మాత్రమే మిగులుతుంది. అందువల్ల నిరుత్సాహంతోనే నిక్కడికి వస్తున్నాను.

హే పార్థివ! నేను వారిని శపించగలను. కాని ఈ యజ్ఞంలో కోపగించటం పనికిరాదు. కాబట్టి అటువంటి యజ్ఞసాధన కాలంలో ఎటువంటి శాపాన్ని ఇవ్వదలచుకోలేదు. హే రాజసింహమా! సత్యపరాక్రముడైన రామచంద్రుని, కాక పక్షధారణ చేసిన మహావీరుని, శ్రేష్ఠుని, నాకు అప్పగించు. అతడు నా దివ్య తేజస్సు ప్రభావంతో యజ్ఞసంరక్షణ చేస్తాడు.

రావణుడు తన పరాజయం తప్పదని గ్రహించి, చింతితుడై, దుఃఖంతో, అంతిమ బ్రహ్మాస్త్రమైన యజ్ఞాన్ని శరణు వేడుతాడు. తన కుమారుడైన మేఘనాథుని ఒక గొప్ప తాంత్రిక యజ్ఞం చేసి అజేయుడై, రాముని సేనా సమేతంగా పరాజితుని చేసే శక్తిని పొందమని ఆదేశిస్తాడు. మేఘనాథుడు నికుంభల అనే పేరు గల ప్రదేశంలోనికి పోయి తన తండ్రి రావణుడు చెప్పిన విధానాన్ననుసరించి తాంత్రిక హోమాన్ని ప్రారంభిస్తాడు. వాల్మీకి రామాయణంలో దాని వర్ణన.

**ఏతస్తు హుత భోక్తారం హుత భుక్సదృశప్రభః**
**జుహువే రాక్షస శ్రేష్ఠో విధి వన్మంత్ర సత్తమైః** - 18

**సహవిర్లాజ సత్కారై ర్మాల్య గంధ పురస్కృతైః**
**జుహువే పావకం తత్ర రాక్షసేంద్రః ప్రతాపవాన్** - 19

**శస్త్రాణి శతపత్రాణి సమిధోథ విభీతకాః**
**లోహితా నిచవా సాంసి స్రుతం కార్ష్ణాయ సంతథా** - 20

అర్థం : ఆ స్థానం పేరు నికుంభల. అగ్ని తుల్యుడైన తేజస్వి ఇంద్రజిత్తు ఇక్కడ విధి పూర్వకంగా అగ్నిలో హవనం చేయసాగాడు. ఆ ప్రతాపశాలి, రాక్షస



శ్రేష్ఠుడైన ఇంద్రజిత్తు మొదట అగ్నిలో మాలను, సుగంధ ద్రవ్యాలను వేసి తరువాత పాయసం అక్షతలతో ఆ సంస్కారం పూర్తి చేసి హవనాన్ని ప్రారంభించాడు. ఆ హవనకుండం నలువైపు శరములను, శస్త్రాలను ఉంచి తాంద్ర కలప ఇంధనంగా అందరూ రక్తవస్త్రాలను ధరించి ఇనుప స్రుక్కువాలతో మారణ తాంత్రిక హోమం చేస్తుండగా విభీషనుడు లక్ష్మణుని వెంట బెట్టుకుని ఆ యజ్ఞాన్ని ధ్వంసం చేయటానికి వెళ్ళగా అక్కడ సేనలు చుట్టూ అంతటా మోహరించి ఉన్నాయి. విభీషణుడు లక్ష్మణునితో అంటాడు.

**సత్వ మింద్రా శనిప్రఖ్యైః శరైరవ కిరం పరాన్**
**అభిద్ర వాశుయా ద్వైనె తత్కర్మ సమాప్యతే** - యుద్ధకాండ సర్గ 86

అర్థం : ఎప్పటి వరకూ ఈ అభిచారిక హోమం పూర్తికాదో, అప్పటి వరకు ఇంద్ర వజ్ర సదృశమైన బాణములతో రాక్షస సేనను బాధిస్తూ ఉండు అని. లక్ష్మణుడా విధంగా చేశాడు. తరువాత

**స్వమనీకం విషణ్ణాంతు శ్రుత్వా శత్రుభిరర్దితం**
**ఉదతిష్ఠత దుర్ధర్షః సకర్మణ యనతుష్టతే ॥** 14 ॥

అర్థం : ఈ వంక అజేయుడైన రావణపుత్రుడు తన సేన శత్రుసేనతో మర్దింపబడి వ్యాకులం కావటం చూచి యజ్ఞం పూర్తి చేయకుండానే లేచాడు.

ఈ విధంగా యజ్ఞం ఫలవంతం కాకపోవటం వల్ల శ్రీరాముని సేనను నశింపజేసి ఇంద్రజిత్తు తాను అజేయుడు కాలేకపోయినాడు.

## శ్రీమద్భాగవతంలో యజ్ఞ మహత్వం

శ్రీ మద్భాగవతంలో యజ్ఞమహత్వం విపులంగా ప్రతిపాదింపబడింది. యజ్ఞం యొక్క మహాశక్తిని వర్ణించే మరెన్నో ప్రసంగాలున్నాయి. యజ్ఞంతోనే సృష్టి ప్రారంభమైనది. దాని వర్ణన ఈ విధంగా ఉన్నది.

జిజ్ఞాస ననుసరించి ఉత్తర రూపంలో బ్రహ్మ విరాట్ భగవానుని స్వరూపాన్ని వర్ణిస్తాడు.

**యదాస్య నాభ్యాం నళినా దహ మాసం మహత్మనః**
**నావిదం యజ్ఞ సంభారా న్పురుషావయ వాహతే**

**తేజయజ్ఞ స్యపశవః సవన స్పతయః కుశా**
**ఇదం చ దేవ యజనం కాలంచో సగుణాన్వితః ॥**
**వస్తూ న్యోషధయః స్నేహరసలోహమదో జ్వలం**
**ఋచో యజూంషి సామాని చతుర్హోతంచ సత్తమ ।**

– భాగవతం స్కందం 2, అ: 6 శ్లో 22, 23, 24

అర్థం : న్యాపక బ్రహ్మము యొక్క (విష్ణు) నాభి నుండి నేను ఉద్భవించినపుడు పురుషుల అవయవాలు గాక మరేయజ్ఞసామాగ్రినీ చూడలేదు.

ఆయన యజ్ఞం పశువులు, వనస్పతులు, దేవతలు యజ్ఞం చేయటానికి తగిన భూమి అన్నిటిని సృజించాడు. పత్రాలన్నిటినీ సృజించాడు. ఓషధులు, నేయి, మధురాదికములు, స్వర్ణాదిధాతువులు, మృత్తిక, జలము, ఋగ్యజుస్సామ అధర్వవేదములు, హవనం చేసే విధిని తెలియజేసే నాలుగు బ్రాహ్మణాలను అన్ని కర్మలను సృష్టి చేశాడు.

**గత యో మతయో శ్చైవ ప్రాయశ్చిత్తం సమర్పణం**
**పురుషావయ వైరేతే సంభారాః సంభృతామయా – 26**

**ఇతి సంభృత సంభారః పురుషావయవైరహం**
**తమేవ పురుషం యజ్ఞం తేనై వాయజమీశ్వరం – 27**

**తపశ్చ మనవఃకాలే ఈజిరే ఋషయోఽపరే**
**పితరో విధాదైత్యామనుష్యాః క్రతుభిర్విభుం ॥ 29॥**

అర్థం : విష్ణు క్రమాదిగతి, దేవతల ధ్యానాతి మతి ప్రాయశ్చిత్తం దానిని భగవదర్పణం చేయటం మొదలైన పురుషావయవములతోనే నేను సృష్టి చేశాను. పురుషావయవములయొక్క సామగ్రి అంతటితోనూ పూజనీయ పరమాత్మ యజ్ఞమును చేశాడు. దాని వెనుక తమ తమ సమయములో మనుష్యులు, ఋషులు, పితరులు, దైవగణములు, దైత్యాదులు గూడా యజ్ఞం ద్వారా యజ్ఞేశ్వరుని, యజ్ఞరూప భగవానుని పూజించారు. దక్షప్రజాపతి తన యజ్ఞం విధ్వంసం కావటం, తన సుపుత్రిక సతీదేవి నిధనం జరిగిన తరువాత చాలా దుఃఖించి శివమహాదేవుని క్షమించమనికోరి, తన పాపానికి ప్రాయశ్చిత్తం రూపంలో విశుద్ధ యజ్ఞాన్ని నెరవేర్చాడు. భాగవతచతుర్థ స్కంధంలో దానివర్ణన ఏడవ అధ్యాయంలో ఉన్నది.



**క్షమాత్ర్యైవం సమిద్వాంసం బ్రహ్మణాచానుమంత్రితః**
**కర్మసంతానయామాస సోపాధ్యాయద్విషగ్నభిః ॥ 26**

**వైష్ణవం యజ్ఞ సంతత్యై త్రికపాల ద్విజోత్తమాః**
**పురోడాశం నిఖవపన్ వీర సంసర్గ శుద్ధయే ॥ 27**

**అధ్వర్య గుణాత్త హవిషాయజమానో విశాంపతే**
**ధియా విశుద్ధయాదద్యౌ తథాప్రాదుర్భూద్ధరిః ॥ 28**

అర్థం :– ఈ విధంగా దక్షుడు తన అపరాధానికి క్షమనువేడి, బ్రహ్మదేవుల అనుమతి తీసుకుని ఉపాధ్యాయ, ఋత్విజ, అగ్ని సహిత యజ్ఞ కర్మాదులను బహు సుందరంగా విస్తరించాడు. మూడు కపాలముల పురోడాశము విష్ణువు నిమిత్తం యజ్ఞం పూర్తిచేయటానికి ప్రమథాది వీరుల శుద్ధికొరకు శ్రేష్ఠులైన బ్రాహ్మణులకు సమర్పించాడు. అధ్వర్యుడపుడు చేతిలో హవిని తీసికొని యజమాన సహితంగా విశుద్ధ బుద్ధి పూర్వకంగా హవనం చేసి వాసుదేవ భగవానుని ధ్యానించాడు. అప్పుడు భగవానుడు సాక్షాత్కరించాడు.

ఋషభదేవులు భగవంతుని అవతారంగాభావిస్తాం. ఆయన పుత్రుడైన భరతుని పేరుతోనే ఈ దేశం భారతవర్షంగా పిలుస్తున్నాం. భరతుడు యజ్ఞంతోనే ఈ దేశాన్ని తపోభూమిని చేశాడు.

**ద్రవ్యదేశకాల వయశ్శుద్ధత్వి విదోదేశోర్వాచ తైః**
**సవైరపి క్రతోభిర్యధేపదేశం శశత కృత్వ ఇయాజ ॥ ॥ 16 ॥**

**భగవతర్షభేణ పరిరక్ష్యమాణ ఏతస్మిన్వర్షేన**
**కశ్చన పురుషోవాంఛన్న్యవిద్యమానభివాత్మనోఽ**
**న్యస్మాత్కథంచన కిమపి కర్హిచిదవేక్షతే**
**భర్తర్యను సవనం విజృంభిత స్నేహాతిశయమంతరేణ ॥ 17 ॥**

**– భాగవతం 5వ స్కంధం – అ.4**

అర్థం : భరతుడు అన్నివిధముల పూర్ణవిధి విధానంతో నూరు, నూరుమార్లు యజ్ఞాలు చేశాడు. అతడి ఆయజ్ఞాలు సాధారణంగా జరగలేదు. ద్రవ్య, దేశ, కాల, యౌవన, శ్రద్ధా, ఋత్విక్కులు, అనేక దేవతల కొరకు, ఇత్యాదుల ద్వారా అతిశయంగా, విస్తారంగా సంపన్నమైనాయి. ఆసమయంలో ఎవరికీ మరొకరితో తన కొరకు గగన కుసుమంవలె ఎటువంటి ప్రార్థన చేయవలసిన కోరిక కలుగలేదు.

ఎవరూ మరొకరి వస్తువు కొరకు లోభపడలేదు. అందరిలోనూ స్నేహం, శీల సంపద, ఉత్సాహం ఉరకలు వేసింది.

## యజ్ఞం ద్వారా దేవశక్తుల తుష్టి, పుష్టి

సృష్టి సంచాలనం చేసే ఈశ్వరుని శక్తులపేరు దేవతలు. అనేక శక్తులు, అనేక దేవతల పేరుతో పిలువబడతాయి. వీరికి ప్రపంచమంతటి విభిన్న సమస్యలు, మనుష్యుల వ్యక్తిగత జీవనంలో సుఖసంపదలు, ఉన్నతి - పతనం, హాని - లాభాలు, రోగశోకాదులతో అతిఘనిష్ట సంబంధం ఉన్నది. ఈ దేవశక్తుల అనుకూలతను పొంది మనుష్యులు చాలా సులభంగా తమ ఉన్నతికి తలుపులు, తెరుచుకోగలుగుతాయి. ఆ దేవతలతో విరోధం కలిగితే మనిషి ఎంత కష్టపడ్డా ప్రయోజనం శూన్యం. దేవశక్తులను ప్రసన్నంచేసుకోటానికి ఎన్నో సాధనలు మొదలైనవి యాజ్ఞిక క్షేత్రంలో వివరింపబడ్డాయి. వీటిలో యజ్ఞం సర్వ శ్రేష్ఠమైనది. యజ్ఞంతో దేవతలు ప్రసన్నులవుతారు. కోరిన కోరికలను నెరవేరుస్తారు. అందుకు అనేక ప్రమాణాలు మనకు కనిపిస్తాయి. అందులో కొన్ని -

**ప్రీయతాం పుండరీకాక్షః సర్వయజ్ఞేశ్వరోహరిః**
**తస్మింస్తుష్టే జగత్తుష్టం ప్రీణతేప్రీణితాం భవేత్ -**

**- మత్స్యపురాణం - అ.239 - శ్లో॥ 38**

అర్థం : - కమలనయనుడైన హరియజ్ఞంతో ప్రసన్నుడవుతాడు. ఆయన సంతోషిస్తే జగత్తంతా సంతోషిస్తుంది. ఆయన ప్రసన్నుడైతే జగత్తంతా ప్రసన్నమవుతుంది.

**యజ్ఞేనదేవాజీవన్తి యజ్ఞేన పితరస్తథా**
**దేవాధీనం ప్రజాసర్వా యజ్ఞాధీనశ్చదేవతా 1**

**యజ్ఞోహి భగవాన్విష్ణుర్యత్ర సర్వం ప్రతిష్ఠితం**
**యజ్ఞార్థం పశవః స్రష్టాదేవాస్త్వోషధయస్తథా 2**

**యజ్ఞార్థం పురుషాః స్రష్టాః స్వయమేవస్వభువా**
**యజ్ఞైశ్చభూత్యై సర్వస్యతస్మాత్యజ్ఞ పరోభవేత్ 3**

**యజ్ఞాశిష్టాశివః సంతోముచ్యతే సర్వకిల్బిషైః**
**ధనం యద్యజ్ఞ శీలానాందేవస్వం తం విదుర్బుధాః 4**



**యజ్ఞేన సమ్యక్పురుషస్తు నాకే సంపూజ్యమాన**
**స్త్రిదశైర్మహాత్మా, ప్రాపోన్తి సౌఖ్యాని మహానుభావా**
**స్తస్మాత్ప్రయత్నేన యజేత యజ్ఞైః 7**

అర్థం : - యజ్ఞంతో దేవతలు, పితరులు జీవిస్తారు. ప్రజలందరూ దేవతల అధీనంలో ఉంటారు. దేవతలందరూ యజ్ఞానికి ఆధీనులు. యజ్ఞమే విష్ణుభగవానుడు. ఆయనలోనే సర్వం ప్రతిష్ఠితమై ఉన్నది. యజ్ఞం కోసమే దేవతలు, ఓషధులు సృష్టింపబడ్డాయి.

స్వయంభువదేవులు యజ్ఞము కొరకే మనుష్యులను సృష్టించారు. అప్పుడాయన అన్నారు. యజ్ఞం అందరకూ కల్యాణకరం. అందువల్ల యజ్ఞతత్పరులు కండి! యజ్ఞావశిష్టాన్ని భుజించేవాడు సర్వపాపములనుండి ముక్తి పొందుతాడు. యజ్ఞశీలుర ధనం, మీద పండితులకు దేవస్వం, ఇవ్వబడింది (మిరాశి)

యజ్ఞంద్వారా మహాత్ముడైన పురుషుడు స్వర్గానికి పోయి, దేవతల పూజలందుకుంటాడు. ఓ మహానుభావులైన ఋషులారా! యజ్ఞకర్తయైన మహానుభావుడు స్వర్గం చేరి అనేక సౌఖ్యాలను పొందుతాడు. అందువల్ల ప్రయత్న పూర్వకంగా యజ్ఞం ద్వారా భగవానుని యజనం చేయండి.

**దైవే కర్మణి యుక్తోహి విభర్తీదం చరాచరం - 75**
**అగ్నౌ ప్రాస్తాహుతిః సమ్యగాదిత్య ముపతిష్ఠతే**
**ఆదిత్యాజ్జాయతే వృష్టిర్వృష్టేరన్నం తతః ప్రజా ।** మనుస్మృతి **- 3 - 76**

అంటే ఏదేవత హోమకర్మయుక్తుడో అతడు చరాచరముల పోషణకర్త. కారణం అగ్నిలోవేసిన అహుతులు ఆదిత్యుని చేరుతాయి. సూర్యుడు వర్షాలు కురిపిస్తాడు. వర్షాలవల్ల, పంటలు పండి అన్నం లభిస్తుంది. అన్నంతో ప్రజాపోషణ జరుగుతుంది. అందువల్ల యజ్ఞకర్త సమస్త ప్రజలను పోషిస్తాడు.

**యజ్ఞైరాప్యాయాపితాదేవా వృష్ట్యుత్సర్గేణవై ప్రజాః**
**ఆప్యాయయంతే ధర్మజ్ఞ యజ్ఞాః కల్యాణ హేతవః ॥ 8**

**శ్రీవిష్ణుపురాణం. ప్ర. అంశ. అధ్యా - 6**

అర్థం : హేధర్మరాజ! యజ్ఞంతో తృప్తి చెంది దేవగణములు వర్షం కురిపించి ప్రజలను తృప్తిపరుస్తారు. యజ్ఞం సర్వధా కల్యాణ హేతువు.

**యోయజ్ఞైరిజ్యతేదేవో వాసుదేవః సనాతనః**
**స సర్వే దైవత తనుః పూజ్యతే పరమేశ్వర ॥**

**కూర్మపురాణం - పూర్వార్థం అ.20 శ్లో॥40**

అర్థం : ఎవరైతే యజ్ఞాలలో సనాతనుడైన వాసుదేవుని భజనచేస్తారో, వారు సదా దేవతల శరీర రూపుడైన పరమేశ్వరుని పూజనంచేసినట్లే. అంటే సనాతనుడైన వాసుదేవుని యజ్ఞాలలో యజనం చేయటంతో సర్వ దేవతలకు యజనం చేసినట్లే.

**తస్మాదీశ ప్రసాదార్థం యూయంగత్వాభువంద్విజాః**
**దీర్ఘసత్రం సమాకృధ్వం యూయం వర్ష సహస్రకం**

**శివపురాణం. వి.స.1, అ.4**

అర్థం : యజ్ఞమే శివుని ప్రసన్నం చేసుకునే శ్రేష్ఠమైన సాధనం. అందువల్ల ఋషి గణములారా! మీరందరూ భూమి మీదికి పోయి వేయి సంవత్సరాలపాటు దీర్ఘకాలీన విశాల యజ్ఞం చేయండి.

**యే విష్ణుభక్తా నిష్కామాయజంతి పరమేశ్వరం**
**త్రి సప్తాకులా సంయుక్తాస్తే యాంతిహరి మందిరం ॥**

**బృహన్నారద పురాణ : అ.39, శ్లో॥ 61**

ఎవరైతే నిష్కామ భావంతో యజ్ఞంచేసి పరమాత్మను పూజిస్తారో వారు తమ ఇరువదియొక్క తరాలతోసహా హరి మందిరానికి చేరుకుంటారు.

## రాజసూయం

యుధిష్ఠిరుడు శాంతిని, పుష్టిని పెంపొందించటానికి, సర్వకామ సిద్ధికి ఏం చెయ్యాలని శ్రీ కృష్ణపరమాత్మ నడిగాడు. శ్రీ కృష్ణదేవులంటారు.

**శ్రీకామః శాంతి కామోవాగ్రహ యజ్ఞం సమారభేత్**
**ద్రష్టయాయు పుష్టి కామోవాతథైవాభిచరన్పునః ॥**
**గ్రహయజ్ఞస్త్రిధాప్రోక్తః పురాణశ్రుతి కోవిదైః**
**ప్రథమోకాయుత హోమః స్యాల్లక్షహోమస్తతః పరం ॥**
**తృతీయః కోటిహోమస్తు సర్వకామఫలప్రదః**
**అయుతేనాహుతీనాంచ నవగ్రహమఖ స్మృతః**
**హోమం సమారభేత్సర్పియవవ్రీహితిలాదినా**



**అర్కః పలాశఖదిరై హ్యపామార్గోథ పిప్పలః ॥**
**ఉదుంబర శమీదూర్వాకుశాశ్చ సమిధః క్రమాత్**
**ఏకైక స్యచాష్ట శతమష్టావింశతివాపునః ॥**
**దక్షిణాభిః ప్రయత్నే బహూన్వా బహువిత్తవాన్**
**లక్షహోమస్తు కర్తవ్యోయదివిత్తం గృహేగృహే ॥**
**యతః సర్వానవాప్నోతి కుర్వన్కామాన్విధానతః**
**పూజ్యేత శివలోకే చ వస్వాదిత్య మరుద్గణైః ॥**
**యావత్కల్ప శతాన్యష్టావథ మోక్షమవాప్నుయాత్**
**సకామోయస్త్విమం కుర్యాల్లక్షహోమం యథావిధిః ॥**
**సతం కామమవాప్నోతి పదం చానంత్యమశ్నుతే**
**పుత్రార్థిర్లభతే పుత్రం ధనార్థీం లభతేధనం ॥**
**భార్యార్థీ శోభనాభార్యాం కుమారీచ శుభః పతిం**
**భ్రష్టరాజ్యస్తథారాజ్యం శ్రీకామశ్శ్రియ మాప్నుయాత్ ॥**
**యంయంకామయేత్కామం తతః ప్రాప్నోతి పుష్కలం**
**నిష్కామః కురుతేయస్తు పరం బ్రహ్మ సగచ్ఛతి॥**

**- అగ్నిపురాణం**

అర్థం : లక్ష్మిని కోరుకునేవారు, (సంపదనుకోరుకునేవారు), శాంతిని కోరేవారు నవగ్రహయజ్ఞం చేయాలి. అలాగే దృష్టి, ఆయువు యొక్క పుష్టి కోరుకునేవారు గూడ ఈ యజ్ఞం చేయాలి. గ్రహయజ్ఞం మూడు విధాలుగా చెప్పబడింది. పురాణవేత్తలు, శ్రుతివేత్తలు ఈ విధంగా చెప్పారు.

"మొదటిది ఆయుతహోమం, రెండవది లక్షహోమం, మూడవది కోటిహోమం, కోరికలను సంపూర్ణంగా తీరుస్తాయి. ఆయుత (పదివేల) ఆహుతులను సమర్పించటంవల్ల అది నవగ్రహ యజ్ఞమని పిలువబడింది.

"అర్క, పలాశ, ఖదిర, మార్గ, పిప్పల, ఉదుంబర, శమీ, దూర్వా, కుశ ఈ సమిధలతో క్రమంగా నేయి, యవలు, వ్రీహి, తిలాది ధాన్యములతో (నవధాన్యాలు) ఒక్కొక్క గ్రహానికి నూట ఎనిమిది, లేదా 28 అహుతులతో హవనం చేయాలి. బాగాధనవంతులైతే, శ్రమించి లక్షహోమం చేయాలి. బాగా డబ్బున్న ఇంట్లో లక్షహోమం చేయటంవల్ల కోరికలన్నీ పూర్తిగా నెరవేరుతాయి. 800 కల్పాల వరకూ వసు, ఆదిత్య, మరుద్గణాదుల ద్వారా శివలోకంలో పూజింపబడతారు. ఆతరువాత మోక్షపదం లభిస్తుంది.

ఎవరైతే సకామ భావనతో ఈ లక్షహోమాన్ని విధి విధాన పూర్వకంగా చేస్తారో వారు కోరిన కోరికలన్నీ తీరుతాయి. అంత్య సమయంలో పరమపదం లభిస్తుంది.

పిల్లలు కావాలనుకునే వారికి పిల్లలు పుడతారు, ధనం కావాలనుకునే వారికి ధనం లభిస్తుంది. భార్యాకావాలనుకునే వారికి అందమైన భార్య లభిస్తుంది. కన్యకు శుభుడైన పతిలభిస్తాడు. రాజ్యం (పదవి) పోగొట్టుకున్నవారికి రాజ్యం (పదవి) లభిస్తుంది. లక్ష్మిని (సంపదను) కోరుకునేవారికి లక్ష్మి (సంపద) లభిస్తుంది.

ఎవరు ఏకోరికలను కోరుకుంటే వారికి కోరినవన్నీ ఎక్కువ పరిమాణంలో లభిస్తాయి. నిష్కామభావంతో లక్షహవనం చేసినవారికి పరబ్రహ్మప్రాప్తి కలుగుతుంది.

## యజ్ఞం వల్ల సమున్నతి

యజ్ఞముల ప్రభావం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆప్రభావం ప్రసరిస్తే మనుష్యుని ఆత్మ, బుద్ధి, ఆరోగ్యం ఎంతో బాగుపడతాయి. ప్రజనన ప్రణాళిక గూడా శుద్ధి చెందుతుంది. సుసంతతి కలుగుతుంది. రజో, వీర్యాలలోపాలు చక్కదిద్దబడతాయి. మందులు వాడటం వల్ల వాటి ప్రభావం శరీరం పైభాగం వరకే పరిమితం. కాని యజ్ఞంవల్ల సూక్ష్మీకరణ చెందిన ఓషధులు యజ్ఞంచేసే స్త్రీ, పురుషుల శ్వాసద్వారా, రోమాలద్వారా శరీరంలోని సూక్ష్మాతిసూక్ష్మభాగాల వరకూ ప్రవేశించి వాటిని శుద్ధిచేస్తాయి. గర్భాశయం, వీర్యకోశం శుద్ధిచేయటంలో యజ్ఞం సాటిలేనిది.

పిల్లలు పుట్టనివారికి, గర్భం నిలవనివారికి, కన్యగా నిలచి పెళ్లికాని వారికి, శిశుమరణాలకీ, యజ్ఞభగవానుని ఉపాసన చేయటంవల్ల కోరిన సంతానం 'సౌఖ్యం లభిస్తాయి. కఠోరమైన ప్రారబ్ధంవల్ల పిల్లలుపుట్టక పోవటం ఎక్కువగా జరుగుతున్నది. అటువంటి దశలో యజ్ఞం ద్వారా వారి సంచిత, ప్రారబ్ధం సంపూర్ణంగా శమిస్తుంది.

గర్భవతి గర్భంలో శిశువు చేరినప్పటినుండీ, జన్మించేటంతవరకూ, నాలుగుసార్లు యజ్ఞసంస్కారంచేసే ఆచారం ఉన్నది కడుపులో పెరుగుతున్న బిడ్డయొక్క గుణ, కర్మ, స్వభావాలు, ఆరోగ్యం, అందచందాలు అన్నీ ఉత్తమంగా ఉండాలి. 'గర్భాధానం', పుంసవనం, సీమంతం, జాత, కర్మ, ఈ నాలుగు సంస్కారాలూ యజ్ఞంతోనే జరుగుతాయి. జీవితాంతం చదువు, శిక్షణ ఇచ్చినా కలుగనంత



విద్య, సంస్కారం, దీక్షవీటివల్ల శిశువుకు లభిస్తాయి. అందువల్లనే మన ఋషులు షోడశ సంస్కారాలను రూపొందించి నిర్దేశించారు. మనదేశంలో వీటిని సక్రమంగా జరిపినంత కాలం ఇంటింటా సంస్కారవంతులైన శిశువులు జన్మిస్తుండేవారు. ప్రస్తుతం ఈ పద్ధతిని వదలివేయటంవల్ల అంతటా వివేకహీనులు, కుసంస్కార వంతులైన సంతానం పుట్టుక వస్తున్నారు. తల్లిదండ్రులకూ, కుటుంబ సభ్యులకూ వారివల్ల దుఃఖం కలుగుతున్నది.

సంతోనోత్పత్తి కార్యంలో యజ్ఞానికి గొప్పప్రాముఖ్యత ఉన్నది. ఎవరికైతే సంతానం కలుగుతుందోవారు వారికి పుట్టబోయే బిడ్డలు యజ్ఞభగవానుని అనుగ్రహంతో సుసంస్కారవంతులు, ఆరోగ్యవంతులు, బుద్ధిమంతులు, సుందరులు, వంశకీర్తి, ప్రతిష్ఠలను పెంపొందించేవారు అవుతారు. సంతానం లేనివారికి సంతానం కలుగుతుంది. ప్రాచీనకాలంలో అనేక ఉదాహరణలు చెప్పుకోవచ్చు.

అయోధ్యాపతి దశరథ మహారాజు యజ్ఞం చేసే తనవారితో ఇలాగంటాడు.

ధర్మార్థ సహితం యుక్తం శ్లీక్షణం వచనమబ్రవీత్ మమతా తప్యమానస్య పుత్రార్థం నాస్తి వైసుఖం – 8

అర్థం : హేవిప్రగణములారా! నేను పుత్రసంతానం కోసం అలమటిస్తున్నాను. నాకెక్కడా ఇసుమంత గూడా సుఖం కనిపించటంలేదు. నేను పుత్రప్రాప్తి కొరకు యజ్ఞం చేయాలని ఆలోచిస్తున్నాను.

**ఋషిపుత్ర ప్రభావేణ కామాన్‌ప్రాప్స్యామి చాప్యహమ్ 10**

**తత్యధావిధి పూర్వంమే క్రతురేష సమాప్యతే**
**తధా విధానం క్రియతాం సమర్థాః కరణేష్వహి 19**

అర్థం : ఋషి పుత్రుడైన ఋష్యశృంగ మహర్షియొక్క యజ్ఞక్రియా నైపుణ్యం ప్రభావంతో అవశ్యం మాపుత్రకామన నెరవేరుతుంది. ఇప్పుడు తమరు విధి పూర్వకంగా యజ్ఞంచేయటంలోనూ, చేయించటంలోనూ సమర్థులైన ద్విజగణములు సావధానులై యజ్ఞం చేయించండి. అప్పుడు విధిపూర్వకంగా, సాంగోపాంగంగా పూర్తవుతుంది.

రాజు చిత్రకేతువు పుత్రుడయే వర్ణన భాగవత పురాణంలో ఈ విధంగా ఉన్నది.

ఇయార్థితః సభగవాన్ కృపాళుః బ్రాహ్మణః సుతః
అపయిత్వాచరుంత్వాష్ట్రం త్వష్టారం యజ్ఞ ద్విజమ్ 27

జ్యేష్ఠాశ్రేష్ఠాచ యారాజ్ఞో మహిషీణాంచ భారత
నామ్నాకృతద్యుతిస్తస్యై యజ్ఞోచ్ఛిష్ట మదాద్ద్విజ 28

సాపితత్ప్రశనాదేవ చిత్రకేతో రధారయత్
గర్భంకృతద్యుతిర్దేవీకృతికాగ్నే రివాత్మజ 30

అధకాల ఉపావృతే కుమారః సమజాయత
జనయచ్ఛూరసేనానాం శృణ్వతాం పరమాంముదం 32

దృష్టోరాజా కుమారస్యస్నాతః శుచిరలంకృతః
వాచయిత్వాఽఽ శిషోవిప్రైః కారయామాస జాతకమ్ 33

– భాగవతం – భ.స్క. 14 అ

అర్థం : చిత్రకేతమహారాజు అంగిర ఋషిని ప్రార్థించగానే బ్రహ్మపుత్రుడు, పరమదయాళువైన అంగిర ఋషి ఆసమయంలో త్వాష్ట్ర చరువును తయారుచేసి త్వష్టను పూజించి యజ్ఞంచేశాడు. పరీక్షిన్మహారాజా! యజ్ఞం పూర్తికాగానే, రాజుయొక్క అనేక రాణులలో పెద్దది, శ్రేష్ఠురాలైన కృతద్యుతికి యజ్ఞశేషాన్ని ఇచ్చాడు అంగిరసుడు. యజ్ఞశేషాన్ని భుజించి చిత్రకేతునిరాణి కృతద్యుతి కృత్తిక అగ్నియొక్క ఆత్మను ధరించినట్లుగా గర్భం ధరించింది. నవమాసాలు నిండి పుత్రుని ప్రసవించింది. అదివిని శూరసేన దేశ నివాసులు పరమానందం పొందారు.

రాజు చిత్రకేతువు పుత్రుడు జన్మించిన వార్తను విని, ఆనంద సాగరంలో నిమగ్నుడైనాడు. శాంత చిత్తంతో స్నాన, ధ్యానాలను కానిచ్చి పవిత్రుడై స్వచ్ఛమైన వస్త్రములను ధరించి, విధిగా బ్రాహ్మణుల ఆశీర్వాదం పొంది తన పుత్రుని జాతకర్మను విధిపూర్వకంగా నెరవేర్చాడు.

## యజ్ఞం యొక్క మహావిజ్ఞానం

ఏనాడైతే ఋగ్వేదంలోని మొదటిమంత్రం కృపతో మనిషి అగ్నిని వెలిగించటం నేర్చుకున్నాడో, ఆరోజునుండీ అది ప్రపంచంలో ప్రభావ శాలియైన సత్వంగా నిలిచింది. ఎంతగొప్ప క్రూరమైన జంతువులైన నిప్పునుచూచి భయపడిపారిపోయేవి. ఎవరి చేతిలో ప్రకాశం, తాపం నియంత్రణలోనికి వచ్చినచో అతని శక్తికి ఇతర ప్రాణులు అప్పుడు దాసోహమన్నాయి. సంగతీ



కరణంతో ఉద్భవించిన అగ్నిని సంగతీ కరణంలోనే ఉపయోగించినప్పుడు దానివలన వేయిరెట్లు సంవృద్ధి లభించింది. సంగతీకరణం వైదిక నామం యజ్ఞం. తరువాత యజ్ఞంతో ఉత్పన్నమైన అగ్నిని యజ్ఞకార్యాలలోనే మనం నియోగించాం. యజ్ఞాగ్ని స్వల్పకాలంలోనే ప్రకృతి ముఖ్యశక్తులైన వైదిక భాషలో దేవతలని పిలువబడేవారిని తన వశంలోనికి తెచ్చుకుని యజమానికి అప్పగిస్తుంది. యజమానుడు అగ్నిమాధ్యమంతో సమస్త దేవతలను పూజించి వశంలోనికి తెచ్చుకో గలుగుతాడు. అగ్నియొక్క కృపవల్ల భౌతిక విజ్ఞానానికి దారితెలిసింది. దాన్ని ఏ విజ్ఞానవేత్తయైనా కాదనలేడు.

ఈ ప్రభావ శాలియైన అగ్ని మొదట్లో కృత్రిమ రూపంతో ఋగ్వేదంలోని మొదటిమంత్రం ప్రేరణతోనే ఉత్పత్తి చేయబడింది. దానిని ఉత్పన్నం చేసే ప్రయత్నం పేరే యజ్ఞం. ఋగ్వేదమంత్రంలో అగ్నిస్తుతిలో పంచవిశేషణాలు చెప్పబడ్డాయి. అవి పంచయజ్ఞాల విభిన్న అభివ్యక్తులకు సంబంధించినవి. వాటి పేర్లతోనే వాటిని మీరు తెలుసుకోవచ్చు. అవి 1) పురోహితం, 2) యజ్ఞదేవత, 3) ఋత్విజః, 4) హోతా, 5) రత్నధాతమమ్. ఈ ఐదు విశేషణాలతో మనం తెలుసుకోగలిగింది, అగ్నియొక్క ప్రథమ ఉత్పాదకుని సమక్షంలో అగ్నిని ఉత్పనంచేసే లక్ష్యం యజ్ఞం చేయటమే. యజ్ఞంతోనే సకల సంవృద్ధులను పొందవచ్చు. మన మొదటి పూర్వీకులు యజ్ఞంతోనే అనేక విజ్ఞానాలను ఆవిష్కరించారు. దానివల్ల మానవ సమాజం, నాగరికత వికసించాయి. సామూహిక రూపంలో విశ్వాత్మ తృప్తికోసం ప్రయత్నం చేయటం, అంతే విశ్వకల్యాణం స్థాయిలో సంవృద్ధికోసం చేసే ప్రయత్నం పేరే యజ్ఞం. అగ్నియే యజ్ఞానికి దేవత.

నవీన విజ్ఞానంలో గూడా భూమి, లోక లోకాంతరాలు, గ్రహ నక్షత్రాదుల ఉత్పత్తి తేజోమయ బాష్పపుంజరూపములైన నీహారికలనుండే జరిగిందని భావిస్తున్నారు. ద్రవ్యం మూడు స్థితులు బాష్ప, ద్రవ, ఘన రూపాలు. ఆదిమ కాలంలో అన్నీ ఘన, ద్రవ, బాష్ప రూపాలలోనే ఉండేవి. ఇనుప ముద్దను తీసుకుని కరెంటు పొయ్యిలో వేస్తే మొదట ద్రవంగానూ, తరువాత ఆవిరిగానూ మారుతుంది. తిరిగి చల్లబరిస్తే ఇనుప ముద్దగానే మారుతుంది. పాశ్చాత్య జగత్తు పృధ్విఉత్పత్తి, పూర్వం సూర్యుని నుండి విడివడి ద్రవంగామారి నిదానంగా ఘనరూప గోళమైనదని. తరువాత దీనిమీద వనస్పతులు, జీవజంతువులు ఆవిర్భవించాయి. ఈ విధంగా పాశ్చాత్య దృష్టి కోణంలో గూడా సృష్టిక్రమం సూక్ష్మం నుండి స్థూలం దిశలో జరిగిందనే.

యజ్ఞంగూడా సృష్టి వృద్ధికి సూక్ష్మకారణంగా ఉండేది. వాయు మండలంలో అనేక రకాల సిద్ధి, సమృద్ధి, సుఖం, సంపద, జిజ్ఞాస, సంయమం, సదాచారం మొదలైనవి ప్రాణం రూపంలో వెలుగొందుతున్నాయి. అక్కడ సూక్ష్మరూపమైన సూక్ష్మప్రాణం, అగ్నితప్తమై జలం లేక పృధ్వీతత్వ రూపాన్ని ధరించి కోరిన ఫలితంగా మారుతుంది. ఈవిధంగా అది శుద్ధ, ఉచిత స్థూల ద్రవ్యం. అందులో జల, పృధివీ అంశలు అధికం. దానిని మరల అగ్నిలోవేసి వాయువు, బాష్పం, ధూమం రూపాల్లో పరివర్తితం, విశుద్ధంచేసి వాయుమండలంలో సుఖ, సమృద్ధులు, నానారకాల అభీష్టాల ప్రాణం తిరిగి తయారవుతుంది.

సృష్టి మొదట్లో సూక్ష్మాది సూక్ష్మప్రాణుల సృష్టి జరిగింది. అవి జన్మతః ప్రత్యేక సిద్ధులలో సంపన్నములై ఉండేవి. వారు కనిపించేవారు, అదృశ్యం కాగలిగేవారు. ఆకాశ సంచారం చేసేవారు. సంకల్ప మాత్రంతోనే లోక - లోకాంతరాలకు పోగలిగేవారు. వారందరూ ఋషులు వారు శ్రుతి సిద్ధులు. వారు బ్రహ్మశబ్దాలతో అనేక రకాల యజ్ఞవిధులు తెలిసినవారు. ఋషిసర్గ తరువాత దేవసర్గ, పితృసర్గ, మనుష్యసర్గ, మరెన్నో ఇతర సర్గలు వచ్చాయి. వారు ఋషులకు బదులు బ్రహ్మచే చెప్పబడిన యజ్ఞాలను నిర్వహిస్తూ తమకూ, లోకానికీగూడా కల్యాణం చేకూరుస్తుండేవారు.

సృష్ట్యాదిలో ఋషిసర్గ, దేవసర్గలకు చెందిన ప్రాణులు సిద్ధి సంపన్నులు కావటంవల్ల కేవలం సంకల్పమాత్రంతోనే కోరిన ఫలాలను పొందగలిగేవారు. అయితే సూక్ష్మ సృష్టికావటంవల్ల యజ్ఞములు స్థూల ప్రక్రియగా కాక కేవలం కల్పం, సంకల్పంతోనే స్థూల ద్రవ్యాలను బాష్ప, వాయు, వేదాధూమములుగా పరివర్తన చేసి వాయుమండలంలో అభీష్ట ఫలాలప్రాణ, కారణ, బీజములుగా తయారుచేసే అవసరంలేదు. కాని సత్యయుగం చివరిలో త్రేతాయుగం మొదట్లో మనుష్యాది సర్గల ఆవిర్భావం జరిగి వృద్ధి జరగటం, దాంతోపాటు మనుష్యులలో ఇచ్ఛ, ఆవశ్యకత, రజోగుణం ఉత్తరోత్తరా పెరిగి, పోతూవచ్చాయి. వివిధ సంకల్పాలతోపాటు ఉచితమై, శుద్ధమైన అభీష్ట ఫలసిద్ధిని కలిగించే స్థూల ద్రవ్యాలను అగ్నిలో హవనం చేసి ధూమ రూపంలో వ్యాపింపజేసి వాయుమండలంలో అభీష్ట ఫలాల కారణరూపమైన ప్రాణంగా మారి ప్రాప్తి, వృద్ధి చేయసాగారు.

త్రేతాయుగంలో పండితులు, వైజ్ఞానికులు కూడానైన ఋషులు ఈ విద్యను చాలా ఉన్నతికి తెచ్చారు. వ్యక్తి సమాజం, దేశంయొక్క ఎట్టి ఆవశ్యకత కలిగినా



వెంటనే ఒక యజ్ఞాన్ని ఏర్పాటుచేసేవారు. సంకల్పాలతోపాటు తగిన ద్రవ్యాలను అగ్నిలో హవనం చేసి కోరిన ఫలితాలను పొందేవారు. ఎంత అభివృద్ధి చేశారంటే, ఈ యజ్ఞాలద్వారా విశిష్ఠ శక్తి సంపన్నులైన దేవతలు, అసురులు, గంధర్వులు, రాక్షసులు మొదలైన ప్రాణులు ప్రత్యక్షం కావటం, రధ, విమానక్షీరాది అనేక ఓషధులు, రాజభవనాలు, అశ్వాలు, వృక్షాలు, గోవులు, నద్యాది మనోహర వస్తువుల సద్యోప్రాప్తిచేయటం గురించి ఎన్నో ఉదాహరణలున్నాయి. సంకల్ప సహితంగా ఎటువంటి ద్రవ్యాలను హవనంచేస్తే ఎటువంటి కోరికలు తీరుతాయో ఋషులు కనిపెట్టారు. గోఘృతం అందుకు చాలా ఉపయోగిస్తుందని తెలుసుకున్నారు.

ఎన్ని హవనీయ ద్రవ్యాలనుపయోగించినా వాటికి ఆవునేయి కలిపి హవనం చేస్తే కలిగినంత సుగంధ పూరితమైన వాయుమండల వైశాల్యం అన్నిటికన్న మిన్నగా కనిపిస్తుంది. ఆవునేయి తర్వాత అటువంటిది చక్కెరమాత్రమే. కర్పూరం, గుగ్గిలం, దేవదారు, చందనం, అగరు, వట్టివేళ్లు, వక్క కొబ్బరి ఖర్జూర, జటామాంసి, గోరోచనం, కుంకుమపూవు, కస్తూరి, లవంగాలు ఏలకులు, కిస్మస్, అంగూర, యవతిలాది ధాన్యాలు, తుంగ, ధూపం, కూడా సుగంధిత వాయుమండలాన్ని విస్తరింపజేస్తాయి. కాని 'ఆవునేయి' సర్వోత్తమమే. ఆవునేయి కలపటంవల్ల ఇతర ద్రవ్యాలు గూడా హవనంతో ప్రాణరూపాన్ని పొంది విశాలమైన వాయుమండలా వరణను ఏర్పరుస్తాయి.

ఈ విషయమంతా ఒక క్రమబద్ధమైన శాస్త్రం, ఆవునేతితోపాటు ఏద్రవ్యాలను, ఏపాళ్లలో కలిపి ఏ సంకల్పాలతో హవనం చేస్తే ఎటువంటి ప్రయోజనాలు వాయుమండలంలో బీజరూప ప్రాణాలుగా తయారవుతాయనేది తెలిసినా కాలవశాన అదంతాలోపించింది. పరిశోధన చేసి ఎంతోకొంత మాత్రమే తెలుసుకో గలుగుతున్నాం.

ఇప్పటివరకూ సృష్టిక్రమం, బ్రహ్మంవల్ల యజ్ఞోత్పత్తి సృష్ట్యాది నుండీ లోకాలకు యజ్ఞాలతోగల సంబంధం, త్రేతాయుగానికి చెందిన ఋషుల ద్వారా యజ్ఞప్రచారం, విస్తరణ, యజ్ఞంతో అభీష్ట సిద్ధి యొక్క వైజ్ఞానిక ప్రమాణాలు, వ్యావహారిక ఆధారాలు, గోఘృత మహత్వం, మొదలైన విషయాలు వర్ణింపబడినాయి. ఇప్పుడు మనం ద్రవ్యంతో వాయుమండలంలో తయారైన అభీష్ట ఫలాల కారణలేక బీజరూప ప్రాణంతో అంకురించిన ఫలం విశేషంగా యజ్ఞాలు చేస్తున్నటువంటి దేశాలలోనే ఎందుకు లభిస్తున్నదీ? అన్న విషయం పరిశీలిద్దాం.

"నవ్య విజ్ఞానంలో ఒక సిద్ధాంతం ప్రతిక్రియావాదం ఏ ద్రవ్యంమీదనైనా, ఏ పదార్థం మీదనైనా శక్తి ప్రయోగింపబడితే అంత వేగంతో శక్తి పూర్వపు చోటుకు పంపబడుతుంది. ఇప్పటి వరకూ ఈ ప్రతిక్రియావాదం వందలాది ఉదాహరణల ద్వారా నిరూపింపబడింది. దీని అభిప్రాయ ప్రకారం యజ్ఞంద్వారా అభీష్ట ఫలప్రాప్తి గూడా ఆ వ్యక్తి, ఆ సమాజం, రాష్ట్రం, అథవాదేశానికి జరుగుతుంది.

మరో విషయం పృథ్వి విషయంగంధం. భూమి ఎల్లప్పుడూ గాలినుండి గంధాన్ని పీలుస్తుంటుంది. వాయువును నిర్గంధం చేస్తుంటుంది పృథ్వియొక్క వికార రూపం పశువులు, మనుష్యులు, చెట్లు వాయువునుండి నిరంతరం గంధాన్ని పీల్చివేస్తుంటాయి. సుగంధవాయువు కొన్ని మైళ్లు సంచరించిన తరువాత తనంతట తానే నిర్గంధమవుతుంది. గంధంతో బరువెక్కినందువల్ల సదాపృథ్వీతలానికి దగ్గరగానే వీస్తుంటుంది. ఆకాశంలోని సూక్ష్మవాయువు, ఎప్పుడూ నిర్గంధంగానే ఉంటుంది. ఈ విధమైన యజ్ఞాలద్వారా, హవనం వల్ల కలిగే అభీష్ట సిద్ధికి కారణం లేదా బీజరూపమైన బాష్పం, పొగ, గంధాలతో యజ్ఞప్రదేశంలోగల భూమి వాటిని పీల్చుకుంటుంది. మరలా కోరిన అన్న, ఫల, దుగ్ధ, సుఖ ప్రసాదాదుల ఉత్పన్నంచేసి ఆప్రదేశానికి అర్పిస్తుంది.

ఒకదేశంలో లోక కళ్యాణార్థం పెద్దయజ్ఞం చేశారనుకుందాం. యజ్ఞం యొక్క ప్రాణ స్వరూపమైన విస్తృతమైన ధూమంపైకిలేచి, విశాలమైన వాయు మండలావరణను చుట్టుముడుతుంది. ఆధూళి తుఫానువలె ప్రక్కనున్న శత్రుదేశాన్ని చుట్టిముట్టిందనుకోండి! అప్పుడు దాని ఫలితం చాలా ఉత్తమంగా ఉంటుంది. ఆ పొరుగు శత్రుదేశం మెల్లమెల్లగా ఈ దేశంతో మైత్రిని పెంచుకుంటుంది. అప్పుడు రెండుదేశాలూ పరస్పరం సహకరించుకుంటాయి. ఆశత్రుదేశవాసులు గూడా వీరివలెనే ఆలోచిస్తారు. పరస్పర ఉపకారంతో పుణ్యఫలాన్ని పొందుతాయి. ఇరువురికీ మంచి జరుగుతుంది.

మనం శ్రీమద్భాగవత పురాణంలో నగరవర్ణనలో ద్వారక మధుర, అయోధ్య, కాశీ, మాయా, కాంచీ, అవంతి వంటి నగరాల్లో సదాయజ్ఞాలవల్ల, కలిగిన ధూమంతో నిండి ఉన్నట్లు చదివాం. అగరు, కస్తూరి, చందనాది సుగంధ ద్రవ్యాల సుగంధంతో సువాసితమయి ఉండేవి. శుద్ధ, సుగంధమయ ప్రసన్నతా పూర్వక, ప్రీతిదాయక వాతావరణం ఏర్పడి ఉండేది. సమాధివర్ధనం మనస్సును ఏకాగ్రం, భావమయం చేయటంలో సహాయపడేది. జనసముదాయం బుద్ధి, స్మృతి, బలం,



ప్రసన్నత మొదలైన వాటికి తోడ్పడేది. దైహిక, దైవిక పరమాణువుల శమనం జరుగుతుండేది.

యజ్ఞ మహత్వం విషయంలో మాజీవితంలో గూడా ఈ శుద్ధి అవునేతిద్వారా సంపన్నం చేయటంవల్ల ఈ సుందర ఫలాలను చాలాసార్లు చూడ గలిగాం.

ప్రాచీన కాలం నుండీ భారతదేశంయొక్క వేదజ్ఞానం, అధ్యాత్మధర్మం, సంస్కృతులకు యజ్ఞమే ప్రధాన కారణం. ఈ భారతీయ ప్రాచీన సంస్కృతి అనేక అవతారాలు, సంత్‌లు, మహాత్ములు, విద్వాంసులు, వైజ్ఞానికులు, ఋషులు, మునులు, ధార్మికులైన రాజులకు జన్మనీయటం చారిత్రక సత్యమే. అది ప్రపంచానికంతటికీ తెలుసు. మొదట్లో పెద్ద పెద్ద రాజులు, చక్రవర్తులు సంపద నార్జించి యజ్ఞాలద్వారా తిరిగి నిశ్శేషంగా వితరణ చేస్తుండేవారు. రఘు మహారాజు దిగ్విజయయాత్రచేసి విశ్వజిద్యజ్ఞం చేశాడు. సమస్త సంపదనూ వితరణ చేస్తే ఖజానాలో చిల్లిగవ్వగూడా మిగలలేదు. కనీసం రాగిపాత్ర గూడా లేదు. వరతంతు మహాముని శిష్యుడైన కౌత్సుడువస్తే మట్టిపాత్రతో అర్ఘ్యపాద్య సత్కారం చేశాడు. మర్యాదా పురుషోత్తముడైన రామచంద్ర భగవానుడు యజ్ఞంలో ఎంత దానం చేశాడంటే సీతామాత గళంలో మంగళసూత్రం మాత్రం మిగిలింది. ఉదార చేతస్కులైన కొందరు యజమానులు యజ్ఞంలో ఋత్విజులకు తమ సమస్తభూమిని దానం చేసేవారు. స్వార్థమనేది ఎరుగని ఆ ఋత్విక్కులు తమకిచ్చిన దానాన్ని స్వీకరించి తిరిగి ఇచ్చివేసేవారు. రాజులు ఆ భూమిని కాపాడి సమాజ శ్రేయస్సుకే ఉపయోగించారు. ఋత్విజులు వదలిన బంగారు, రత్నాలు మొదలైన వాటిని ఎవరూ పాప భయంతో తీసుకునేవారుకాదు. అది ప్రజలకే చెందిపోయేది. మరుత్తు అనే మహారాజు విశ్వవిఖ్యాతమైన యజ్ఞం చేశాడు. అప్పుడు ఋత్విజులు స్వీకరించి, వదలివేసిన అపార సంపదను ఋషుల అనుమతి పొంది ధర్మరాజు **రాజసూయానికి** వినియోగించాడు.

పుణ్యకార్యాలలో చేతనైనంత సహకారంచేస్తే అది గూడా పుణ్యమే. యజ్ఞంలో ఎక్కువమంది ధనం మీద కోరిక లేకుండానే సహాయకులై యజ్ఞకార్య సంపాదనలో భాగం పంచుకునేవారు. మహాశూరులు, వీరులు, విద్వాంసులు, మహాపురుషులు గూడా నిరభిమానులై యజ్ఞానికి సంబంధించి అతి సామాన్యులలో సామాన్యులుగా కలిసిపోయి సంతోషంగా కృషిచేసేవారు. మరున్మహారాజు యజ్ఞంలో సాక్షాత్తుగాదేవ, మరుద్గణాలే సేవచేశారు. వేదవ్యాసమహర్షి ఆయజ్ఞాన్ని ఎంతగానో ప్రశంసించారు. శ్రీమద్భాగవతంలో అంటారు.

**మరుత్తస్య యధాయజ్ఞోన తధ్యాన్యస్య కంచన**

**సర్వం హిరణ్మయంత్వా సీనయత్కించిచ్చాస్య శోభనం 27**

**అమ్మాద్యదింద్రః సోమేన దక్షిణాభిద్విజాతయః**

**మరుతః పరివేష్టారో విశ్వేదేవాః సభాసదః 28**

ధర్మరాజు రాజసూయయజ్ఞం చేసేటప్పుడు వంట ఇంటి బాధ్యతను భీమసేనుడు, ఖజానాను దుర్యోధనుడు, పూజాసత్కారాలు సహదేవుడు. సామగ్రిని సేకరించటం నకులుడు, పెద్దలసేవ అర్జునుడు, పాదప్రక్షాణన స్వయంగా శ్రీకృష్ణుడు సపర్యలను ద్రౌపది, దానాధ్యక్షత మహామన కర్ణుడు, యుయుధాన, వికర్ణ, విదురాదులు బాధ్యతలు స్వీకరించారు. అటువంటి స్వర్ణయుగాన్ని తలచుకుంటేనే ఆనందం ఉప్పొంగి ఉరకలువేస్తుంది.

## యజ్ఞంలో సావధానంగా ఉండటం చాలా అవసరం.

యజ్ఞం సఫలం కావాలంటే విధి, వ్యవస్థ సక్రమంగా తమాషాలతో యజ్ఞం చేయటం వ్యర్థమే గాక హానికరం గూడా. "నాస్తియజ్ఞసమంరిపుః" అవిధి పూర్వకంగా చేసిన హవనం శత్రువుతో సమానంగా హానికలిగిస్తుంది. అదే, విధి పూర్వకంగా చేసిన యజ్ఞం కామధేనువు, కల్పవృక్షం. దరిద్రమనేది దరిదాపులకు రాలేదు.

యజ్ఞం ఒక రకంగా వైజ్ఞానిక ప్రక్రియ. ప్రయోగశాలలో ప్రయోగాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. తుపాకీ తూటాలు చేసే కర్మాగారంలో నిర్లక్ష్యంగా తూటాలు తయారుచేస్తే వాటిని తరువాత తుపాకీతో పేలిస్తే తుస్సు మనవచ్చు. అందువల్ల కార్ఖానా నిర్వాహకులు మెలకువగా ఉండాలి. యజ్ఞం చేసేటప్పుడు అటువంటి మెలకువ కావాలి.

బ్రహ్మ, అధ్వర్యువు, ఉద్గాతా, ఋత్విజులు, అచార్యాదులు, కార్యకర్తలు ఎవరి పనులను వారు చక్కగా పంచుకోవాలి. ఎవరి పనివారు చక్కగా చేయాలి. మేనేజ్‌మెంట్ సక్రమంగా ఉండాలి. యజ్ఞమంటే సామాన్యంకాదు. చాలాజాగ్రత్తగా చేయాలి. అందరూ బాధ్యతతో పనిచేయాలి. అప్పుడే కార్యక్రమం విజయవంత మవుతుంది.

★★★